ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

Ph:8368102842
నాశా క్లినిక్
డా.భానుప్రకాష్ MBBS
సంప్రదించు వేళలు: ఉ.7.30 నుంచి 8.30 వరకు
సా.4 గం.నుంచి రాత్రి.8.30 వరకు
డా.నిహారిక BHMS
సంప్రదించు వేళలు:
ఉ.9 గం. నుంచి సా.5 గం. వరకు
Ph:9704461510
మా మెడికల్స్
ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఓ.డి.చెరువు

సంపుటి-1 | సంచిక - 85 | బుధవారం 24 డిసెంబర్ 2025 | పేజీలు - 10 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati



అందరిలోనూ క్వాంటమ్ టెక్నాలజీపై ఆలోచన

## టెక్ విద్యార్థులతో సిఎం చంద్రబాబు

# క్వాంటం టాక్

ఆధునిక పరిశోధనల కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ..

సామాన్యుల సాధికారతే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం సంస్కరణలు..

ఏఐ, క్వాంటం నిపుణులుగా యువతను సిద్ధం చేసేలా ప్రణాళికలు..

విశాఖను ఏఐ హబ్, అమరావతిని క్వాంటం వ్యాలీగా రూపొందించేందుకు కసరత్తు... సిఎం చంద్రబాబు..

**అమరావతి, డిసెంబర్ 23 :**

ప్రస్తుతం అందరూ క్వాంటమ్ టెక్నాలజీ గురించే ఆలోచిస్తున్నారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఆధునిక పరిశోధల కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ ఉంటుందని చెప్పారు. వేలాది టెక్ విద్యార్థులతో ఆన్‌లైన్‌లో 'క్వాంటమ్ టాక్' నిర్వహించిన సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. అన్ని రంగాల్లోనూ క్వాంటమ్ కంప్యూటింగ్ పనిచేయబోతోందన్నారు. క్యూబిట్, వైసర్ సంస్థలతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 1970లో చైనా ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చింది. 1991లో భారత్‌లో ఆ సంస్కరణలు వచ్చాయి. ఆ తర్వాత ఎక్కడా వెనక్కి తిరిగి చూడలేదు. వ్యవసాయ రంగంలో సంస్కరణలతో ఆర్థికాభివృద్ధికి ముందడుగు పడింది. హరిత విప్లవంతో దేశ స్థితిగతులు సమూలంగా మారాయి. ఆహార ధాన్యాల విషయంలో భారత్ స్వయం సమృద్ధి సాధించింది. సామాన్యుల సాధికారతే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం సంస్కరణలు తీసుకొస్తోంది. విశాఖకు చాలా ఐటీ కంపెనీలు (మిగతా 2లో)

ప్రజా స్వామ్యంలో ఎవరు ఎవరినీ

# ఏమీ పీకలేరు

తెలంగాణవాళ్లు తిడితే వైసీపీపై దూషణలా..

మెడికల్ కాలేజీల ప్రస్తావన డైవర్ట్ చేసేందుకే పిచ్చి ప్రేలాపనలు..

సీజ్ దషిప్ అన్నారు అక్రమ బియ్యం సరఫరా ఆగిందా...

బంధుప్రీతి లేనప్పుడు మీ అన్నకే ఎమ్మెల్సీ ఎందుకో..

మీరు ఎన్ని సంవత్సరాలు చంద్రబాబుకు కాపుకాసినా మాకేం అభ్యంతరం..

మీ ఎమ్మెల్యే నానాజీ ప్రొఫెసర్ పై దాడి చేశాడు..అదేంటీ..

లోకేష్ వద్ద కమీషన్లు స్టాపెట్టి మరీ పీకుతున్నావ్..

పవన్‌కళ్యాణ్‌పై మాజీ మంత్రి అంబటి ఫైర్... (మిగతా 2లో)




**తాడేపల్లి, డిసెంబర్ 23 :**

పవన్ ప్రసంగాలు పరిశీలిస్తే విచిత్రంగా ఉందని.. ఓపెనింగ్లో ఓవరాక్షన్ చేస్తారు.. ఇంటర్వెల్లో ఇరిటేషన్ అవుతారు.. కన్ క్లూజన్లో కన్ఫ్యూజ్ అవుతారంటూ వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు చురకలు అంటించారు. మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పవన్ ఏం మాట్లాడుతున్నాడో ఆయనకీ అర్థం కాదని.. వినేవాళ్లకు అంతకన్నా అర్థం కాదంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు."వైఎస్సార్సీపీ పార్టీని, పార్టీ నాయకత్వంపై తీవ్రమైన పదజాలం వాడుతున్నారన్నారు. ఎందుకు పవన్ అంతలా ఊగిపోయి పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారన్నారు. ఎవరినో బెదిరించాలనే భావన పవన్ మాటల్లో కనిపిస్తుందన్నారు. పవన్ మిమ్మల్ని ఎవరైనా వైఎస్సార్సీపీ వాళ్లు ఏమైనా అన్నారా.. అంటే చెప్పండి. మిమ్మల్ని తిట్టింది తెలంగాణ వాళ్లు.. వైఎస్సార్సీపీ వాళ్లు కాదు. ఎందుకు వైఎస్సార్సీపీపై తీవ్రమైన పదజాలంతో

గర్భిణీపై దాడిచేసిన

## వ్యక్తి అరెస్టు




**కదిరి, డిసెంబర్ 23 :**

శ్రీసత్యసాయి జిల్లా ముత్యాలవాండ్లపల్లిలో గర్భిణిపై దాడి చేసిన వైకాపా కార్యకర్త అజయ్‌దేవ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడిని కదిరి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా నడిపించుకుంటూ పీఎస్‌కు తీసుకెళ్లారు. జగన్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం ముత్యాలవాండ్ల పల్లిలో వైకాపా పార్టీ కార్యకర్తలు వీరంగం సృష్టించారు. గ్రామంలో కేకు కోసి, బాణసంచా (మిగతా 2లో)

# టిడిపికి మరోపదవి

అదనపు సోలిసిటర్ జనరల్‌గా మాజీ ఎంపి కనకమేడల



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 23 :**

తెలుగుదేశం పార్టీ కేంద్రంలో మరో పోస్ట్ కొట్టేసింది. ఎన్‌డిఏ భాగస్వామిగా ఉన్న టిడిపి కేంద్రంపై పట్టు బిగిస్తోంది. ఇప్పటికే అశోకగజపతిని గోవా గవర్నర్‌గా నియమించగా తాజాగామాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్‌కు కేంద్ర ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. సుప్రీంకోర్టు లో భారత ప్రభుత్వాన్ని ప్రాతినిధ్యం వహించే అదనపు సొలిసిటర్ జనరల్‌గా ఆయనను మోదీ సర్కార్ నియమించింది. ఈ పదవిలో ఆయన మూడేళ్ల పాటు కొనసాగనున్నట్లు కేంద్ర ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈపదవికి దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన న్యాయపదవుల్లో ఒక్కటిగా గుర్తింపు ఉంది. కనకమేడల రవీంద్ర కుమార్ నియామకం న్యాయరంగంలో ఆయనకు ఉన్న అనుభవానికి, సామర్థ్యానికి గుర్తింపుగా రాజకీయ, న్యాయ వర్గాలు భావిస్తున్నాయి. (మిగతా 2లో)

# ఉత్తమ విద్య..ఉత్తమ చికిత్స

పీపీపీ విధానంపై మరోమారు మంత్రి స్పష్టీకరణ..

బాలికల వసతిగృహం నిర్మాణానికి జగన్ రూ. 5 కోట్లు కూడా ఇవ్వలేదు..

వసతి గృహం భవనం నిర్మాణం పూర్తి చేయడంలో జగన్ చేతులెత్తేశారు..

80 శాతం పూర్తయిన భవన నిర్మాణాన్ని వైసీపీ ప్రభుత్వం రద్దు చేయడం దారుణం..

సిద్దార్థలో వసతి గృహం ప్రాంభించిన సత్యకుమార్ యాదవ్..



**విజయవాడ, డిసెంబర్ 23 :**

విద్యార్థులకు ఉన్నత వైద్య విద్య, ఉత్తమ చికిత్సే లక్ష్యంగా పీపీపీ విధానాన్ని ప్రభుత్వ అమలు చేస్తోందని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాల బాలికల నూతన వసతి గృహ నిర్మాణ భవనాన్ని మంత్రి సత్య కుమార్ యాదవ్ , ఎంపీ కేశినేని శివనాథ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వైద్య కళాశాలలో బాలికల వసతిగృహం నిర్మాణానికి జగన్ రూ. 5 కోట్లు కూడా ఇవ్వలేదని.. నిధులు ఇవ్వని వ్యక్తికి పీపీపీ కళాశాలల గురించి మాట్లాడే అర్హత లేదని వ్యాఖ్యానించారు. ఈ కళాశాల వసతి గృహం భవనం నిర్మాణం పూర్తి చేయడంలో జగన్ చేతులెత్తేశారని విమర్శించారు. 80 శాతం పూర్తయిన భవన నిర్మాణాన్ని వైసీపీ ప్రభుత్వం రద్దు చేయడం దారుణమని మండిపడ్డారు. త్వరలో మొత్తం 5 ఫ్లోర్లను విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. సిద్ధార్థ నర్సింగ్ కళాశాల విద్యార్థుల వసతి సమస్యను పరిష్కరిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం (మిగతా 2లో)

అక్రమ వలసదారులకు

## ట్రంప్‌గాలం

స్వచ్ఛందంగా అమెరికా వీడే వారికి 3వేల డాలర్ల తోఫా..

విమాన ప్రయాణం కూడా ఉచితమే



**వాషింగ్టన్, డిసెంబర్ 23 :**

అక్రమ వలసదారులను దేశం నుంచి పంపించేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్న ట్రంప్ యంత్రాంగం.. వారికి గతంలో ప్రకటించిన ఓ ఆఫర్‌ను భారీగా పెంచింది. అమెరికా వీడేందుకు అంగీకరించిన వారికి ఇస్తామన్న స్టైఫండ్‌ను మూడు వేల డాలర్లకు పెంచినట్లు పేర్కొంది. స్వదేశానికి వెళ్లిపోయేందుకు ఉచితంగా విమాన ప్రయాణ సదుపాయానికి ఇది అదనమని తెలిపింది. ఈ హాలీడే ఆఫర్ ఈ ఏడాది చివరి వరకు మాత్రమేనని సోషల్ మీడియాలో ఓ ప్రకటన చేసింది. డీహెచ్‌ఎస్ ప్రకారం ఈ ఏడాది జనవరి నుంచి 19లక్షల మంది అక్రమ వలసదారులు స్వచ్ఛందంగా దేశాన్ని వీడిపోయారని సమాచారం. వీరిలో కొన్ని వేల మంది సీబీపీ హోమ్ యాప్‌ను వినియోగించు (మిగతా 2లో)

శాస్త్రోక్తంగా కోయిల్

# ఆళ్వార్ తిరుమంజనం

వైకుంఠ ఏకాదశికి పకడ్బందీగా ఏర్పాట్లు...

దర్శనాల్లో సామాన్య భక్తులకే పెద్ద పీట..

తొలి మూడు రోజులు టోకెన్ ఉన్న భక్తులకే దర్శనం..

చివరి ఏడు రోజుల్లో సర్వ దర్శనం ..

వైకుంఠ ఏకాదశిపై ప్రత్యేక బోర్డు సమావేశంలో పలు నిర్ణయాలు..

జనవరి 1వ తేదీలకు సామాన్య భక్తులకు ఈ-డిప్ విధానం ద్వారా దర్శన టోకెన్లు..

టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్..




**తిరుమల, డిసెంబర్ 23 :**

తిరుమల శ్రీవారి ఆలయంలో 30 తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను పవిత్రమైన పరిమళ జలాన్ని ప్రోక్షణ చేసి, నీటితో శుభ్రం చేశారు. ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈ సందర్భంగా ఆలయం వెలుపల ఈవో అనిల్ కుమార్ (మిగతా 2లో)

# కుటుంబ సర్వేకి సిద్ధం

ఈ నెలాఖరు నుంచే కుటుంబ సర్వే

ప్రజల సమగ్ర వివరాలు సేకరణ


ప్రభుత్వ పథకాల పారదర్శక అమలుకు నిర్ణయం



**అమరావతి, డిసెంబర్ 23 :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీ వ్యాప్తంగా ఈనెలాఖరు నుంచి సమగ్ర కుటుంబ సర్వే చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ప్రతి కుటుంబం వివరాలు సేకరించనుంది. ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా సమగ్ర సర్వే నిర్వహణ చేయనుంది. సంక్షేమ పథకాలు, ప్రభుత్వం అందించే ప్రయోజనాలు అమలు కోసం ఈ సర్వే చేయనుంది.రాష్ట్రంలోని ప్రతి ఇంటి వివరాలు ప్రభుత్వ రికార్డుల్లో ఖచ్చితంగా నమోదు చేసేలా చూడటం ఈ సర్వే లక్ష్యం. అర్హులైన అన్ని కుటుంబాలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు, సేవలను సకాలంలో అందించడానికి (మిగతా 2లో)

# టెక్ విద్యార్థులతో క్వాంటం టాక్




(మొదటి పేజీ (తరువాయి)

వస్తున్నాయి. భవిష్యత్తులో నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి ఆ నగరం చిరునామాగా మారబోతోంది. తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాం అని చంద్రబాబు వివరించారు.

సక్సెస్ అయిన ఫార్ములానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మళ్లీ తెరపైకి తీసుకువచ్చారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఐటీని ప్రమోట్ చేస్తూ ఎలాంటి ప్రణాళికలు రచించారో... ఇప్పుడు క్వాంటం, ఏఐను ప్రమోట్ చేయడానికి అదే స్ట్రాటజీని అవలంభిస్తున్నారు. అంతర్జాతీయంగా మారుతున్న పరిణామాలు, జాతీయ స్థాయిలో తీసుకున్న పాలసీలను అందిపుచ్చుకునేలా ఏపీ యువతను ముఖ్యమంత్రి సిద్ధం చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఐటీ కంపెనీలకు అవసరమైన నిపుణులను, ఉద్యోగులను అందించేందుకు పెద్ద ఎత్తున ఇంజనీరింగ్ కాలేజీలను చంద్రబాబు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు విభజిత ఏపీలో క్వాంటం, ఏఐ, డీప్ టెక్ కంపెనీలకు అవసరమైన నైపుణ్యం ఉన్న హ్యూమన్ రిసోర్సెస్‌ను బిల్డప్ చేస్తున్నారు. ఓవైపు క్వాంటం, ఏఐ, డీప్ టెక్ కంపెనీలను రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానిస్తూనే... మరోవైపు ఏఐ, క్వాంటం నిపుణులుగా యువతను సిద్ధం చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఏపీ నుంచి 50 వేల మంది ఏఐ, క్వాంటం నిపుణలను తీర్చిదిద్దేలా సీఎం ప్రణాళికలు రూపొందిస్తున్నారు. విశాఖను ఏఐ హబ్, అమరావతిని క్వాంటం వ్యాలీగా రూపొందించేందుకు కసరత్తు ముమ్మరం చేశారు. హైదరాబాద్ డెవలప్‌మెంట్ కోసం ఉమ్మడి రాష్ట్రంలో తాను అనుసరించిన పాలసీనే ఏపీ డెవలప్‌మెంట్ కోసం సీబీఎన్ మళ్లీ అమలు చేస్తున్న పరిస్థితి. రాష్ట్రంలోనే కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏఐ, క్వాంటం నిపుణులను అందించేలా ఏపీలో ఎకో సిస్టంను చంద్రబాబు తయారు చేస్తున్నారు. మరికొన్ని నెలల్లో ఏపీకి క్వాంటం కంప్యూటింగ్ మెషిన్ రానుంది. మరో ఎనిమిది నెలల్లో క్వాంటం వ్యాలీలో క్వాంటం టవర్లు సిద్ధం కానున్నాయి. ప్రణాళికల్లో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా టెక్ స్టూడెంట్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద ఎత్తున క్వాంటం టాక్ నిర్వహించారు. చంద్రబాబు నిర్వహించిన క్వాంటం టాక్ కార్యక్రమంలో టెక్ స్టూడెంట్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ అభిప్రాయాలను, ఆలోచనలను సీఎం చంద్రబాబుతో పంచుకున్నారు. క్వాంటం, ఏఐ రంగాలను ఏపీలో ఎలా అభివృద్ధి చేయాలనే అంశంపై విద్యార్థులకు సీఎం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న పాలసీలు, అభివృద్ధి కార్యక్రమాలను అందిపుచ్చుకునేలా విద్యార్థులు, యువత ఆలోచన చేయాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సూచించారు.

# ఏమీ పీకలేరు

(మొదటి పేజీ (తరువాయి)

ఊగిపోతున్నారు” అంటూ అంబటి దుయ్యబట్టారు.

“కూటమి అసమర్థత వల్ల అనేకమైన ఇష్యూలు వచ్చాయి. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం, చంద్రబాబు ప్రైవేట్పరం చేయాలని చూస్తున్నారన్నారు. భవిష్యత్లో లక్షల కోట్ల విలువ చేసే మెడికల్ కాలేజీలను తన మనుషులకు చంద్రబాబు కట్టబెట్టేస్తున్నాడని తెలిపారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ స్కామ్. కోటి మందికి పైగా ప్రజలు కోటి సంతకాలు చేశారు. మెడికల్ కాలేజీల అంశాన్ని డైవర్ట్ చేయడానికే పవన్ కళ్యాణ్ ఇప్పుడు పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మెడికల్ కాలేజీల్లో స్కామ్ జరుగుతుందని ఆరోపించారు.

..ఈ స్కామ్ లో ఎవరైనా చేరితే.. చంద్రబాబు, లోకేష్కు కిక్ బ్యాగ్లు ఇస్తే చట్టం ముందు శిక్షిస్తామని చెప్పామన్నారు. విచారణ క్రమంలో లోపల కూడా వేస్తామని చెప్పింది వాస్తవమన్నారు. స్కామ్ ఉందని మేం చెబుతుంటే, మమ్మల్నే లోపల వేస్తారా.. మీ సంగతి తేలుస్తామని పవన్ మాట్లాడుతున్నాడన్నారు. చంద్రబాబు మాట్లాడకుండా పవన్తో మాట్లాడిస్తున్నాడే ఎందుకు మీకంత భయం?. 15 ఏళ్లు కలిసే ఉంటామని చెబుతున్నావ్.. కలిసుంటే మంచిదేగా వద్దని ఎవరు చెప్పారు?. 15 ఏళ్లు అగ్రిమెంట్ రాసే పార్టీ దేశంలో ఎక్కడా లేదన్నారు. పవన్ కళ్యాణ్ పార్టీ తప్ప. 15 ఏళ్లు కలిసి ఉండేది రాష్ట్రానికి మంచి చేయడానికి కాదన్నారు. వైఎస్ జగన్ అధికారంలోకి వస్తాడని కూటమికి భయమన్నారు. ఏమీ లేకపోయినా మద్యం స్కామ్ పేరుతో ఎంతమందిని లోపలేశారు. విచారణల పేరుతో లడ్డూ వ్యవహారంలో మీరు చేస్తున్నది ఏంటి?. మెడికల్ కాలేజీల స్కామ్ పవన్కు వాటా ఉంది కాబట్టే పవన్ ఊగిపోతున్నాడు. ప్రజలు మెచ్చిన రోజున వైఎస్సార్సీపీని అధికారంలోకి రాకుండా ఎవరూ అడ్డుకోలేరన్నారు. అవినీతి, లంచాలకు తావులేకుండా పాలన ఉండాలన్నారు. డబ్బులు లేనిదే లోకేష్ ట్రాన్స్ఫర్లు చేస్తున్నారా?. సీజ్ ద షిప్ అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్ బియ్యం అమ్మకం ఆగిందా పవన్ సమాధానం చెప్పాలి అన్నారు.

..కాకినాడ పోర్టు నుంచి బియ్యం బ్రహ్మాండంగా వెళ్లిపోతున్నాయి, మధ్యవర్తులు డబ్బులు సంపాదించుకుంటున్నారు. బియ్యం డబ్బుల్లో మీకు వస్తుందిగా. చక్కగా డబ్బు తీసుకుని సర్దుకుంటున్నారుగా. మీరు నీతి నిజాయితీ గురించి మాట్లాడటమా పవన్ అని ఎద్దేవా చేశారు. ఎన్ని సంవత్సరాలైనా మీరు చంద్రబాబుకు కాపు కాయండి మాకేం అభ్యంతరం లేదు. ఎన్నికల్లో ఓడినా గెలిచినా జగన్ సింగిల్గానే వస్తారు. పదవుల కోసం ఎవరి వద్దా దేహీ అని మేం అడుక్కోమన్నారు. పవన్ మాట్లాడితే బంధు ప్రీతి లేదు.. అవినీతి సహించను అంటారు. మరి మీ అన్నగారికి ఎమ్మెల్సీ ఎందుకు?.

..కులతత్వానికి వ్యతిరేకమంటారు. జనసేనలో రెండు మంత్రి పదవులు ఓసీలకే ఎలా ఇచ్చారు?. అని ప్రశ్నించారు. బీసీలు, ఎస్సీలు మీ పార్టీకి అవసరం లేదా?. పవన్ కళ్యాణ్ సోదరుడే ఎమ్మెల్సీ అవ్వాలా?. క్యాబినెట్లో పవన్ కళ్యాణ్ సోదరుడికి మంత్రి ఇస్తామని చంద్రబాబు రాసిచ్చాడు. చంద్రబాబు ఈ మాట చెప్పి ఏడాదైంది.. ఏమైంది మంత్రి పదవి. దేహీ అని పదవులు అడుక్కునే మీరు మమ్మల్ని దూషించడమా?. ప్రైవేట్ పంచాయతీలు చేస్తున్నారని డీఎస్పీ జయసూర్య పై ఫిర్యాదు చేశావ్ ఏమైంది? అని ప్రశ్నించారు.

..నీ ఫిర్యాదు ఎవరైనా పట్టించుకున్నారా... ఆ డీఎస్పీపై చర్యలు తీసుకున్నారా?. రోమాలు తీస్తాం.. అరచేతిలో గీతలు చెరిపేస్తాం లాంటి పిచ్చిమాటలను పవన్ మానుకోవాలని హెచ్చరించారు. మాట్లాడితే ప్రాణత్యాగం చేయడానికి సిద్ధం అంటాడు. రాష్ట్రంలో అనేక సమస్యలున్నాయి మీకు చేతనైతే వాటిపై పోరాడండి. చంద్రబాబు, లోకేష్ అవినీతిలో వాటా లేదని పవన్ ప్రమాణం చేయగలరా?. అని అడిగారు. పవన్ జలధారపై ప్రమాణం చేసి చెప్పండి... నేను క్షమాపణ చెబుతా. జనసేన పార్టీ కార్యాలయం క్రమంగా పెరిగిపోతోంది. పార్టీ కార్యాలయం కోసం 20 ఎకరాలు కొన్నారు. మీ సినిమాలన్నీ ఫ్లాపులవుతుంటే అంత డబ్బు ఎక్కడి నుంచి వచ్చింది సమాధానం చెప్పు పవన్ అని ప్రశ్నించారు. చంద్రబాబు, లోకేష్ నెలకు ఇంత అని లెక్కగట్టి పవన్ కు ఇస్తున్నారు. పవన్ వాళ్ల దగ్గర మేస్తున్నాడు. మాపై కూస్తున్నాడు. మీ ఎమ్మెల్యే పంతం నానాజీ ఓ ప్రొఫెసర్ను కొట్టాడు అది రౌడీయిజం కాదా? మాట్లాడితే పీకుతాం పీకుతాం అని మాట్లాడుతున్నారు. పవన్ ఏంటీ ఈ పీకుడు లాంగ్వేజ్. నువ్వు మాత్రం చంద్రబాబు, లోకేష్ దగ్గర కమిషన్లను స్త్రాపెట్టి మరీ పీకేస్తున్నావ్. ప్రజాస్వామ్యంలో ఎవరు ఎవరిని ఏం పీకలేరు. ..ఏపీలో అనేక స్కామ్లు జరుగుతున్నాయి. అన్ని స్కాములపై వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చాక చట్టప్రకారం లోపలేస్తాం. అన్ని స్కాముల పై విచారణ జరుగుతుంది. మీ రెడ్ బుక్కు మా కుక్క కూడా లెక్కచేయదు. రెడ్ బుక్ సాంప్రదాయాన్ని తెచ్చింది మీరే. మీరు తెచ్చిన రెడ్ బుక్ సాంప్రదాయానికి మీరూ బలయ్యే పరిస్థితులు వస్తాయేమో ఆలోచించండి. రెడ్ బుక్ సంప్రదాయాన్ని సమాజానికి ఎక్కిస్తున్నారు. పిల్లకాకి లోకేష్కు ఏం తెలుసు ఉండేలు దెబ్బ. ముందుంది మొసళ్ల పండుగ” అంటూ అంబటి రాంబాబు హెచ్చరించారు.

# ఉత్తమ విద్య..ఉత్తమ చికిత్స

(మొదటి పేజీ (తరువాయి)

చేశారు. మెడికల్ కాలేజీ హాస్టల్‌కు 2017లోనే రూ.21 కోట్లు నిధులు మంజూరు చేశారని.. గత ప్రభుత్వం నిధులు నిలిపివేయటంతో నిర్మాణ పనులు నిలిచి పోయాయని ఎంపీ కేశినేని శివనాథ్ మండిపడ్డారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాగానే మిగిలిన నిధులు మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. హాస్పిటల్‌కు కావలసిన నిధులను చంద్రబాబు, మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. నిర్మాణాలకు అవసరమైన నిధులను మంజూరు అయ్యేలా చూస్తామని చెప్పారు. క్యాన్సర్ చికిత్సకు పూర్తి సౌకర్యాలతో ప్రత్యేక ఆసుపత్రి అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. మారుమూల ప్రాంతాల్లోనూ కార్పొరేట్ వైద్యం అందేలా పీపీపీ మోడల్ తెచ్చామని ఎంపీ కేశినేని శివనాథ్ వివరించారు. కాగా.. ఎంబీబీఎస్ విద్యార్థినులు, సీనియర్ రెసిడెంట్ మహిళా డాక్టర్స్ కోసం నూతన వసతి గృహ నిర్మాణ భవనాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, గద్దె రామ్మోహన్, కలెక్టర్ లక్ష్మీ శా, అడిషనల్ డి. ఏమ్. ఈ వెంకటేష్, సూపరింటెండెంట్ వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

# గర్భిణీపై దాడిచేసిన వ్యక్తి అరెస్టు

(మొదటి పేజీ (తరువాయి)



కాలుస్తూ అరుపులు, కేకలతో హంగామా చేశారు. గ్రామానికి చెందిన ఏడునెలల గర్భిణి సంధ్యారాణి ఇంటివద్ద పదేపదే బాణసంచా కాల్చడంతో.. శబ్దాలతో ఇబ్బందిగా ఉందని, పక్కకు వెళ్లి కాల్చుకోండని ఆమె చెప్పారు. దీంతో వైకాపా నాయకులు కోపంతో ఊగిపోయారు. ఆ పార్టీ కార్యకర్త అజయ్‌దేవ్ ఆమెపై దాడిచేశాడు. గర్భిణి అన్న కనికరం కూడా లేకుండా ఆమె జుట్టు పట్టుకుని లాగి, కడుపుపై కాలితో తన్ని గాయపరిచాడు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు.. మంగళవారం అజయ్‌దేవ్‌ను అరెస్ట్ చేశారు. నిందితుడిని రిమాండ్‌కు పంపనున్నట్లు కదిరి డీఎస్పీ శివనారాయణస్వామి తెలిపారు.

# అక్రమ వలసదారులకు ట్రంప్ గాలం

(మొదటి పేజీ (తరువాయి)


కున్నట్లు తెలిసింది. ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన తొలి ఆరు నెలల్లోనే 1.5లక్షల మందిని బహిష్కరించగా.. దాదాపు 13వేల మంది స్వచ్ఛందంగా వెళ్లిపోయినట్లు తెలిసింది. అయితే, ఈ గణాంకాలకు సంబంధించి అధికారిక సమాచారం వెలువడలేదు. అక్రమ వలసదారులపై కొరడా ఝుళిపిస్తున్న ట్రంప్ యంత్రాంగం.. వందలాది మందిని అరెస్టు చేస్తోంది. అనంతరం వారిని నిర్బంధ కేంద్రాలకు తరలిస్తోంది. ఈ క్రమంలో స్వచ్ఛందంగా అమెరికా వీడాలనుకునే వారికి ప్రోత్సాహకంగా వెయ్యి డాలర్లు ఇస్తామని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఈ ఏడాది మేలో ప్రకటించింది. ఇందుకోసం కస్టమ్స్ అండ్ బార్డర్ ప్రొటెక్షన్ హోమ్ యాప్‌లో నమోదు చేసుకోవాలని సూచించింది. అటువంటి వారిని నిర్బంధించాల్సిన అవసరం లేకుండా చూస్తామని, బలవంతంగా స్వదేశానికి తరలించాల్సిన జాబితా నుంచి తొలగిస్తామని పేర్కొంది. అంతేకాదు వారిపై విధించిన జరిమానాలపైనా మినహాయింపు ఇస్తామని చెప్పింది. ప్రభుత్వం అందిస్తోన్న ఈ ప్రత్యేక ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోని అక్రమ వలసదారులకు అరెస్టు, బహిష్కరణ మాత్రమే మార్గమని డీహెచ్ఎస్ అధికారులు హెచ్చరిస్తున్నారు. అంతేకాదు అటువంటి వారికి అమెరికాకు మళ్లీ తిరిగి వచ్చే అవకాశమే ఉండదని స్పష్టం చేస్తున్నారు.

# టిడిపికి మరో పదవి

(మొదటి పేజీ (తరువాయి)

రాజకీయ జీవితంతో పాటు న్యాయరంగంలోనూ చురుకైన పాత్ర పోషించిన ఆయనకు ఇప్పుడు దేశస్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించడం ప్రత్యేకంగా నిలుస్తోంది. కేంద్ర ప్రభుత్వ విధానాలకు సంబంధించిన న్యాయ అంశాలపై కనకమేడల రవీంద్ర కుమార్ కీలక పాత్ర పోషించనున్నారు. రాజ్యాంగపరమైన కీలక వివాదాల్లో ప్రభుత్వ వాదనను ఆయన బలంగా వినిపిస్తారని కేంద్రం భావిస్తోంది. కనకమేడల రవీంద్ర కుమార్‌కు ఈ పదవి వరించడంతో తెలుగుదేశం పార్టీ వర్గాల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. పార్టీ నేతలు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అనుభవజ్ఞుడైన న్యాయవాదికి ఈ పదవి రావడం సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వ వాదనకు బలం చేకూరుస్తోందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కనకమేడల రవీంద్ర కుమార్‌ను అదనపు సొలిసిటర్ జనరల్‌గా కేంద్ర ప్రభుత్వం నియమించడం తెలుగు రాష్ట్రాలకు గర్వకారణంగా నిలుస్తోందని టీడీపీ నేతలు ప్రశంసిస్తున్నారు. మూడేళ్ల పాటు సుప్రీంకోర్టులో భారత ప్రభుత్వ తరఫున సేవలందించనున్న ఆయనకు ఈ పదవి న్యాయరంగంలో ఉన్న ప్రతిభకు లభించిన గొప్ప గుర్తింపుగా భావిస్తున్నారు.

# శాస్త్రోక్తంగా కోయిల్ అళ్వార్ తిరుమంజనం



(మొదటి పేజీ (తరువాయి)

సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ, సాధారణంగా ఉగాది, ఆణివార అస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి టీటీడీ చేసిన ఏర్పాట్ల గురించి ఈవో మాట్లాడుతూ డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది నిర్వహించనున్న వైకుంఠ ద్వార దర్శనాల కోసం పగడ్బంది ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రెండు నెలలుగా అధికార యంత్రాంగం తనిఖీలు నిర్వహించి ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, భద్రతా ఏర్పాట్లు, అన్న ప్రసాదాలు, వసతి, క్యూ లైన్ల నిర్వహణ, పార్కింగ్ సౌకర్యాలపై ప్రణాళికలు సిద్ధం చేశారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం మేరకు వైకుంఠ ఏకాదశిపై ప్రత్యేక బోర్డు సమావేశం నిర్వహించి సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. డిసెంబర్ 30న వైకుంఠ ఏకాదశి, 31న వైకుంఠ ద్వాదశి, జనవరి 1వ తేదీలకు సామాన్య భక్తులకు ఈ-డిప్ విధానం ద్వారా దర్శన టోకెన్లు కేటాయించామన్నారు. భక్తులందరికీ అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఐదు రోజుల పాటు ఈ-డిప్ రిజిస్ట్రేషన్ కు అవకాశం కల్పించామన్నారు. దాదాపు 24 లక్షల మంది భక్తులు ఈ-డిప్ కు రిజిస్ట్రేన్ చేసుకోగా మొదటి మూడు రోజులకు 1.89 లక్షల భక్తులను ఈ-డిన్ ద్వారా ఎంపిక చేసి టోకెన్లు కేటాయించామని తెలిపారు. ఈ మూడు రోజులకు టోకెన్లు పొందిన భక్తులకు నిర్దేశిత తేది, సమయాన్ని కేటాయించడం జరిగిందని, ఆ సమయం ప్రకారమే భక్తులు దర్శనానికి వస్తే ఎలాంటి ఇబ్బంది కలగకుండా రెండు గంటల్లోనే దర్శనభాగ్యం కలుగుతుందని అన్నారు. ఈ-డిప్ ద్వారా టోకెన్ పొందలేని భక్తులు జనవరి 2 నుండి 8వ తేది వరకు సర్వ దర్శనం క్యూ లైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. మొదటి మూడు రోజులు మాత్రమే ఈ-డిప్ విధానంలో టోకెన్లు కేటాయించామని, చివరి ఏడు రోజులు భక్తులు నేరుగా తిరుమలకు వచ్చి సర్వ దర్శనం క్యూలైన్ల ద్వారా వైకుంఠ ద్వార దర్శనాలు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. అదేవిధంగా జనవరి 2 నుండి 8వ తేది వరకు రోజుకు 15 వేల రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను, 1500 శ్రీవాణి దర్శన టికెట్లను ఆన్ లైన్ లో విడుదల చేశామని చెప్పారు. తిరుపతి, తిరుమల స్థానికులకు స్థానికుల కోటా కింద జనవరి 6,7,8 తేదీల్లో రోజుకు 5వేల టోకెన్లు జారీ చేయనున్నట్లు తెలియజేశారు. వైకుంఠ ద్వార దర్శనాలకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే కారణంగా చంటి పిల్లల తల్లిదండ్రులు, వృద్ధులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, డిఫెన్స్ వంటి ప్రత్యేక దర్శనాలను రద్దు చేశామని చెప్పారు. శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్న ప్రసాదాలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. భద్రతకు సంబంధించి 3500 మంది పోలీసులు, 1150 మంది టీటీడీ విజిలెన్స్ సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పరిస్థితిని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకుని భక్తులు వేచి ఉండే సమయాన్ని తగ్గించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడతామన్నారు. భక్తులందరూ టీటీడీ సూచనలు పాటిస్తూ సంయమనంతో స్వామివారిని దర్శించుకుని



# కుటుంబ సర్వేకి సిద్ధం

(మొదటి పేజీ (తరువాయి)

ఈ సర్వే చేస్తోంది. అలాగే ఈ సర్వే ద్వారా ప్రజాసేవల పంపిణీ సామర్థ్యాన్ని మెరుగుపరచనుంది. డిసెంబర్ నెల చివరి వారం నుంచి ఏకీకృత కుటుంబ సర్వే ప్రారంభం కానుంది. గ్రామీణ ప్రాంతాల్లోని గ్రామ సచివాలయాలు, పట్టణ ప్రాంతాల్లోని వార్డు సచివాలయాల సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఈ సర్వే చేయనున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబ ప్రస్తుత పరిస్థితిని ధ్రువీకరించడానికి, నవీకరించడానికి ప్రభుత్వ సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాల నుంచి అర్హత కలిగిన ఏ కుటుంబం లేదా వ్యక్తి తప్పించుకోకుండా చూడటమే ఈ సర్వే ముఖ్య లక్ష్యం. ఖచ్చితమైన నూతనంగా తీసుకున్న కుటుంబ రికార్డులు ప్రభుత్వ ధ్రువపత్రాలు, ఆమోదాలను జారీ చేయడానికి సమయం ఆదా అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ సర్వే ద్వారా వచ్చిన సమాచారం ఆధారంగా అన్ని విభాగాల్లో అనవసరంగా ఉన్న వాటిని ధ్రువీకరించాల్సిన అవసరం ఉండదు. ప్రభుత్వ సమాచారం ఖచ్చితత్వం, పరిపూర్ణతను మెరుగుపరచడం ఈ సర్వే ముఖ్య ఉద్దేశ్యం. కుటుంబ వివరాలను నేరుగా ఇంటి దగ్గర నవీకరించడం ద్వారా ప్రభుత్వ విధానాలను, పథకాలను మరింత సమర్థవంతంగా ప్లాన్ చేసి అమలు చేసే అవకాశం ఉందని అనుకుంటుంది. సర్వే నిర్వహించడం ద్వారా భవిష్యత్తు సంక్షేమ కార్యక్రమాల రూపకల్పనను మెరుగుపరచడానికి అవకాశం ఉంటుందని భావిస్తోంది. ప్రభుత్వ సిబ్బంది ఈ సర్వేను ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ ద్వారా నిర్వహించనున్నారు. తద్వారా సమాచారం త్వరగా, ఖచ్చితంగా నమోదు చేయనున్నారు. సాధ్యమైన ప్రాంతాల్లో ఇప్పటికే నమోదైన రికార్డులను, సమాధానాలను ముందస్తుగా పూర్తి చేయడానికి ఉపయోగిస్తారు. తద్వారా ప్రతి కుటుంబానికి పట్టే సమయం తగ్గనుంది. ఆధార్ ప్రామాణీకరణను ఉపయోగించి గుర్తింపు ధ్రువీకరణను సురక్షితంగా నిర్వహిస్తారు. ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని కాపాడుతూ రికార్డులు సరైనవని నిర్ధారించనుంది. ప్రభుత్వ పాలన మరింత పారదర్శకంగా పని చేసేందుకు ఈ సర్వే ఉపయోగపడనుంది. పౌర కేంద్రీకృత పాలన దిశగా ఏకీకృత కుటుంబ సర్వే ఒక ముఖ్యమైన అడుగుగా ప్రభుత్వం అనుకుంటుంది. సర్వేయర్లకు ఖచ్చితమైన సమాచారాన్ని అందించడం ద్వారా, పౌరులు తమ కుటుంబ వివరాలు అలాగే ఉన్నాయని, వారు ప్రభుత్వ సేవలను సజావుగా పొందుతున్నారని నిర్ధారించుకోవడంలో సహాయపడుతుంది. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సేవల పంపిణీని మెరుగుపరచడానికి, జీవన నాణ్యతను పెంచడానికి డిజిటల్ టెక్నాలజీ, ప్రజా – స్నేహపూర్వక విధానాలను ఉపయోగించేందుకు ఈ సర్వే ఉపయోగపడనుంది.


# నిర్దేశిత గడువులోగా ధాన్యం కొనుగోళ్లు

## ఏపీ వ్యాప్తంగా ఒకే తరహా బ్యాంక్ గ్యారెంటీలు

## అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశాలు

**అమరావతి, డిసెంబర్ 23 :**

వివిధ జిల్లాల్లో నిర్దేశిత గడువులోగా ధాన్యం కొనుగోళు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రస్థాయి బ్యాంకర్లతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచనలు ఇచ్చారు. ఏపీ వ్యాప్తంగా ఒకే తరహా బ్యాంక్ గ్యారెంటీలు ఇచ్చేలా చూడాలని దిశానిర్దేశర చేశారు. ధాన్యం కొనుగోళ్లతో సహా వివిధ పంట ఉత్పత్తుల మార్కెటింగ్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అధికారులతో చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు సీఎం చంద్రబాబు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు విధానం మేరకు తక్షణమే చర్యలు ఉండాలని నిర్దేశిరచారు. రైతుల దగ్గర ధాన్యం కొనుగోళ్లు చేసే మిల్లర్లు ఎక్కడా అక్రమాలకు పాల్పడకుండా చూడాలని అధికారులకు మార్గనిర్దేశర చేశారు. ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. మరోవైపు.. ఐఐటీ మద్రాస్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. యువతలో నైపుణ్యం పెంచేలా క్వాంటం టెక్నాలజీ కోర్సులు ఉండాలని దిశానిర్దేశర చేశారు. పాఠశాలల్లో దశలవారీగా కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశానికి ఐఐటీ మద్రాస్, ఐఐటీ



తిరుపతి, ఐబీఎం సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. వచ్చే ఏడాది నుంచి రెండేళ్ల పాటు నాలుగు విడతల్లో విద్యార్థులకు ఏఐపై అవగాహన కల్పించేలా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సూచించారు. 7,8,9 తరగతులు చదివే విద్యార్థులకు క్వాంటంపై అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 2026 జనవరి చివరిలో స్టూడెంట్స్ పార్టనర్ షిప్ సమ్మిట్ నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఆ సమ్మిట్‌లో విద్యార్థులు తమ ఇన్నోవేషన్స్ ప్రదర్శించేలా ఏర్పాట్లు చేద్దామని సీఎం చంద్రబాబు సూచించారు.

# గ్రామాలకూ ఎలక్ట్రిక్ బస్సులు

## ఆర్టీసి అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం



**అమరావతి, డిసెంబర్ 23 :**

గ్రామాలకు వెళ్లే పల్లెవెలుగు బస్సులు కూడా ఎసితో కూడా ఇవి బస్సులను సిద్ధం చేయాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. ఏపీఎస్ ఆర్టీసీలో ఇకపై కొత్తగా ప్రవేశపెట్టే ఎలక్ట్రిక్ బస్సులు ’ప్లలెవెలుగు’కు చెందినవైనా తప్పనిసరిగా ఏసీవే ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రవేశపెట్టదలచిన 1,450 బస్సులు కూడా ఈవీనే కొనుగోలు చేయాలని సూచించారు. గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని గోదావరి జిల్లాల్లో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ముందుగా ఏర్పాటు చేయాలని, వీటికి సంబంధించి త్వరలోనే టెండర్లు పిలవాలని సూచించారు. ఏపీఎస్ ఆర్టీసీలో ప్రవేశపెట్టే ఈ బస్సుల రోడ్ మ్యాప్‌పై సచివాలయంలో అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.





నరసాపురంలో కరెంటోళ్ల జనబాట కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న విద్యుత్ శాఖ ఏఈ గంగాధర గుప్తా.

## విద్యుత్ సరఫరాలో సమస్యలు పరిష్కరించేందుకే కరెంటోళ్ల జనబాట

*నరసాపురంలో కార్యక్రమం..*
*విద్యుత్ శాఖ ఏఈ గంగాధర గుప్తా..*

**బెళుగుప్ప, డిసెంబర్ 23:**
గ్రామాల్లో ప్రజలకు అందించే విద్యుత్ సరఫరా లో ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం " కరెంటోళ్ల జనబాట" కార్యక్రమాన్ని తీసుకువచ్చారని మండల విద్యుత్ శాఖ ఏఈ గంగాధర్ గుప్తా పేర్కొన్నారు. కరెంటోళ్ల జనబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం బెళుగుప్ప మండలం పరిధిలోని నరసాపురం గ్రామానికి విద్యుత్ శాఖ అధికారులు తరలి వెళ్లారు. అక్కడి స్థానిక టీడీపీ మండల కన్వీనర్ ప్రసాద్, ప్రజలతో ఏఈ గంగాధర్ గుప్తా మాట్లాడుతూ గ్రామాల్లోని విద్యుత్ సరఫరా లో సమస్యలను పరిష్కరించి, నాణ్యమైన నిరంతరాయ విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వము ప్రతి మంగళవారం, శుక్రవారం ఎంపిక చేసిన గ్రామాలలో విద్యుత్ శాఖ అధికారులు పరిశీలిస్తామని ఏమైనా సమస్యలు ఉంటే తమ ద ృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టల్ ద్వారా ప్రజలకు వివరించారు. ముఖ్యంగా 11 కేవీ, ఎల్ టి లైన్ లో వ్యవసాయ విద్యుత్తు లైన్ల పరిశీలన, క్రిందకు వేలాడే విద్యుత్ తీగలన సరి చేయడం, వాలిపోయే స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభాలను గుర్తింపు, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ దిమ్మెలను ఎత్తును పెంచడం లేదా ఫెన్సింగ్ ఏర్పాటు వంటి సమస్యలను విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల ద ృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామన్నారు. నరసాపురం గ్రామంలో సుమారు 80 కు పైగా వివిధ రకాల విద్యుత్ సమస్యలను అధికారులు ద ృష్టికి రావడంతో వాటిని ఆన్లైన్లో నమోదు చేసి పంపినట్లు ఏఈ గంగాధర్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ గంగాధర గుప్తా తో పాటు టీడీపీ మండల కన్వీనర్ ప్రసాద్, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కందుల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*వ్యవసాయ అధికారి జగదీష్ బాబు..*



**కనేకల్ డిసెంబర్ 23:**
మండలంలో కందపంట సాగుచేసిన రైతుల కోసం ప్రభుత్వం కంద పంట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగా పరిచుకోవాలని మండల వ్యవసాయ అధికారి జగదీష్ బాబు అన్నారు. రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ఉండేందుకు ప్రభుత్వం కంద పంట సాగు చేసిన రైతులు వేరే ప్రాంతాల మార్కెట్ కు వెళ్లి వెయ్య ప్రయాసలు పడకుండా, దళారుల చేతుల్లో మోసపోకుండా ఉండేందుకు ప్రభుత్వం రైతుల కోసం కందులు కొనుగోలు కేంద్రాన్ని మండలంలో ఏర్పాటు చేసిందని రైతుల నుండి ఏపీ మార్క్ ఫెడ్ వారిద్వారా పందులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు క్వింటాలు ధర 8 వేల రూపాయలతో ఎకరానికినాలుగు క్వింటాళ్ల చొప్పున కొలువులు చేయనున్నారు కందుల పంట సాగుచేసిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని సూచించారు. రైతు సేవా కేంద్రాల్లో ఆర్ఎస్కే సిబ్బందిని సంప్రదించి సీఎంఏఐడి అప్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఇది రైతుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన మంచి విధానమని దీనిని రైతుల సద్విని చేసుకోవాలని ఆయన తెలిపారు.

## సైబర్ నేరాలు, మహిళలపై నేరాలు, ఫోక్సో చట్టంపై అవగాహన

**ఆత్మకూరు, డిసెంబర్ 23:**
జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్సై లక్ష్మణరావు, పీఎస్సై సాయికుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, శక్తి టీమ్ సంయుక్తంగా సైబర్ నేరాలు, మహిళలపై నేరాలు, పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సైబర్ నేరాల వల్ల జరుగుతున్న మోసాలు, వాటి నుండి ప్రజలు ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు.



అలాగే శక్తియాప్ ఉపయోగాలు, మహిళలు, చిన్నారుల భద్రతకు సంబంధించిన చట్టాలు, పోక్సో చట్టం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఏదైనా అనుమానాస్పద ఘటనలు జరిగినట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు



: ఆత్మకూరు హైస్కూల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

## రేపు బెళుగుప్పలో హిందూ సమ్మేళనం

*హిందూ సమ్మేళన నిర్వహణ సమితి..*

**బెళుగుప్ప, డిసెంబర్ 23:**
బెళుగుప్ప శ్రీనివాస విద్యా నికేతన్ స్కూల్ మైదానంలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హిందూ సమ్మేళన నిర్వహణ సమితి పేర్కొంది.



భారతదేశానికి ఆత్మ హిందూధర్మం,హిందూ సంస్క ృతి అందుకే స్వామి వివేకానంద హిందువుగా జీవించు హిందువునని గర్వించు అని ప్రపంచానికి చాటి చెప్పారు.ఈ లక్ష్యంతోనే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్ )1925 నుండి పనిచేస్తుందని, 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందరరేగా హిందూ సమ్మేళనం వైభవంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే రేపు గురువారం బెళుగుప్ప లో జరగబోవు హిందూ సమ్మేళనం కు ముఖ్య అతిథులుగా కమలపాడు శ్రీ గురుసేవానంద స్వాములు, ప్రధాన వక్తగా అనంతపురం విభాగ ప్రచారక్ లక్ష్మణ్ పాల్గొంటారన్నారు. హిందువులు కుటుంబ సభ్యులతో పాల్గొని, హిందూ సమాజ ఐక్యతను చాటుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని హిందూ సమ్మేళన నిర్వహణ సమితి పేర్కొంది.

## హెల్మెట్‌ధారణపై అవగాహన బైక్ ర్యాలీ

**తాడిపత్రి, డిసెంబర్ 23:**
పట్టణంలో రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా ద్విచక్ర వాహనదారుల్లో హెల్మెట్ ధారణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో పట్టణ పోలీసులు మంగళవారం బైక్ ర్యాలీని చేపట్టారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు చేపట్టిన బైక్ ర్యాలీ కార్యక్రమానికి తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని తాడిపత్రి అర్బన్ పోలీసు స్టేషన్ వద్ద బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ బైక్ ర్యాలీ తాడిపత్రి అర్బన్ పోలీసు స్టేషన్ నుండి ప్రారంభమై అశోక్ పిల్లర్, ఆంజనేయ స్వామి విగ్రహం కూడలి, మెయిన్ బజార్, గాంధీ కట్ట మీదుగా కొనసాగి తిరిగి అర్బన్ పోలీసు స్టేషన్‌కు చేరుకుంది.



హెల్మెట్ ధారణపై అవగాహన కల్పిస్తున్న పట్టణ పోలీసులు



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఈ సందర్భంగా ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణ రక్షణ సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, రూరల్ సీఐలు ఆరోహణరావు, శివగంగాధర్ రెడ్డి, ఎస్సైలు గౌస్ బాషా, ధరణిబాబు, పట్టణంలోని వివిధ ద్విచక్ర వాహన షోరూంల నిర్వాహకులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కనేకల్ పోలీసు స్టేషన్ తనిఖీ

*కళ్యాణదుర్గం డీఎస్పీ పి.రవిబాబు..*

**కనేకల్ డిసెంబర్ 23:**
కళ్యాణదుర్గం సబ్ డివిజన్ పరిధిలో గల కనేకల్ పోలీస్ స్టేషన్ ను కళ్యాణ్ దుర్గం డిఎస్పి పి రవి బాబు మంగళవారం వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందరరేగా పోలీసు స్టేషన్‌లోని పరిపాలనా వ్యవస్థ, కేసుల నమోదు విధానం, దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను సవివరంగా పరిశీలించారు.స్టేషన్‌లో నమోదైన పెండింగ్ కేసులు, కోర్టు సంబంధిత కేసుల స్థితిగతులు, ఎఫ్ఐఆర్‌లు, కేస్ డైరీలు, జనరల్ డైరీ, స్టేషన్ హౌస్ రికార్డులు, సీజ్ చేసిన వస్తువుల భద్రత వంటి అంశాలను డీఎస్పీ ప్రత్యేకంగా తనిఖీ చేశారు.ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదులను



కనేకల్ పోలీస్ స్టేషను తనికి చేస్తున్న కళ్యాణదుర్గం డీఎస్పి రవిబాబు



కళ్యాణదుర్గం డిఎస్పి రవిబాబు, రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణను సత్కరించిన కనేకల్ పోలీసులు

సకాలంలో నమోదు చేసి, న్యాయబద్ధంగా విచారణ చేపట్టాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డీఎస్పీ అధికారులకు సూచించారు.అనంతరం పోలీసు సిబ్బందితో మాట్లాడిన డీఎస్పీ విధుల నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రజలతో మమేకమై మర్యాదపూర్వకంగా వ్యవహరించి, పోలీసు శాఖపై 100% విశ్వాసం పెంపొందించేలా పనిచేయాలని సూచించారు. నేరాల నియంత్రణ, రౌడీ షీటర్లు, అనుమానితులపై నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు. రాష్ట్రస్థాయి అవార్డు ఏబిసిడి ఎంపికలో భాగంగా కష్టపడి పనిచేసి కేసును వరిత ప్రతిన సేవించినందుకు ప్రతి ఒక్క అధికారిని ప్రత్యేకంగా అభినందించారు. రోజురోజుకు సైబర్ క్రైమ్ పెరిగిపోతుందని దాన్ని పోలీసులు ముందుగానే పసిగట్టి ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిగా ఏర్పాటు చేయాలన్నారు.ఈ తనిఖీ కార్యక్రమంలో రాయదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, కణేకల్ ఎస్సై నాగ మధు, ట్రైనీ ఎస్సై నారాయణ రెడ్డి మరియు కనేకల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా హిందూ సమ్మేళనం సన్నాహక బైక్ ర్యాలీ

**తాడిపత్రి, డిసెంబర్ 23:**
హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్వర్యంలో మంగళవారం పట్టణంలో బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ కట్ట నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ శ్రీరాముల పేట, నంద్యాల రోడ్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ చేరుకొని సీబీ రోడ్ మీదుగా జ్యోతిరావు పూలే సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, వాల్మీకి సర్కిల్, గాంధీ సర్కిల్, వైఎస్ఆర్ సర్కిల్, అశోక్ పిల్లర్ మీదుగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ సర్కిల్, శ్రీ క ృష?దేవరాయలు సర్కిల్ మీదుగా ఫ్లై ఓవర్ వద్ద నుంచి సీబీ రోడ్ మీదుగా



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



బైక్ ర్యాలీలో పాల్గొన్న బీజేపీ నేతలు

అభయాంజనేయ స్వామి విగ్రహం నుంచి మెయిన్ బజార్ నుంచి గాంధీ కట్ట వద్ద ముగిసింది. కాషాయ జెండాలను ద్విచక్ర వాహనాలకు కట్టుకొని, జైశ్రీరామ్ అంటు నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందరరేగా జై శ్రీరామ్ భక్త మండలి అధ్యక్షులు నిచ్చెనమెట్ల రాధాకృష్ణ మాట్లాడుతూ ఈనెల 27న మధ్యాహ్నం మూడున్నర గంటలకి శ్రీ షిర్డిసాయిబాబా దేవస్థానంలో నిర్వహించు హిందూ సమ్మేళనానికి మద్దతుగా సన్నాహక బైక్ ర్యాలీ చేపట్టామని తెలిపారు. ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ, విశ్వహిందూ పరిషత్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, హిందూ సమ్మేళన నిర్వహణ సమితి నేతలు పాల్గొన్నారు.

## యర్రగుడిలో శ్రీ మారెమ్మ దేవర ఉత్సవాలు

*ఘనంగా అమ్మవారి ఊరేగింపు..*

**బెళుగుప్ప, డిసెంబర్ 23:**
బెళుగుప్ప మండలం పరిధిలోని యర్రగుడి గ్రామంలో మంగళవారం గ్రామదేవత శ్రీ మారెమ్మ దేవి దేవర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం ఉదయం అమ్మవారి ఆలయం వద్ద గణపతి పూజ,గంగపూజ, పుణ్యాహవాచనం, కలసస్థాపన, నవగ్రహారాధన, అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం



శ్రీ మారెమ్మ దేవత దేవర ఉత్సవాల సందర్భంగా గ్రామంలో వెలసిన దుకాణాలు



విద్యుత్ దీపాలంకరణతో అలంకరించిన ఆలయం

అమ్మవారి ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. మంగళవారం రాత్రి బలిహరణ కార్యక్రమం చేపట్టారు. గ్రామ దేవత మారెమ్మ దేవర ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణతో అలంకరించారు. బంధువులు, స్నేహితులతో గ్రామం జనసంద్రమైంది.



గ్రామదేవత మారెమ్మ దేవతల ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం



అమ్మవారికి నీరాఘట్టం సమర్పించడానికి వెళ్తున్న భక్తులు.



ముట్టాల పంచాయతీలో పరిశుభ్రతను పరిశీలించిన జిల్లా పరిషత్ సీఈవో శివ శంకర్ .

## ముట్టాల పంచాయితీ ఆకస్మిక తనిఖీ

*జిల్లా పరిషత్ సీఈవో శివ శంకర్ ..*

**ఆత్మకూరు , డిసెంబర్ 23:**
జిల్లా పరిషత్ సీఈవో శివ శంకర్ ఆత్మకూరు మండలం నందలి ముట్టాల గ్రామపంచాయతీని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రౌండ్ నందు గ్రీన్ అంబాసిడర్ ద్వారా జరుగుతున్న చెత్త సేకరణను పరిశీలించి ఇళ్ల వద్దే పొడి చెత్త, తడి చెత్త ఇచ్చేలాగా విస్త ృతంగా ప్రచారం కల్పించాలని చెప్పారు. గ్రామస్తులతో చెత్త సేకరణ, నీటి సరఫరా మొదలగు కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీకి చెందిన ఎస్డబ్ల్యుపిసి షెడ్ ను పరిశీలించి తడి చెత్త పొడి చెత్తను సక్రమ పద్ధతిలో వేరుచేసి తడి చెత్త నుండి వర్మి కంపోస్టు ఎక్కువ ఉత్పత్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ.లక్ష్మీనరసింహ, పంచాయతీ కార్యదర్శి మల్లేష్, ఫీల్డ్ అసిస్టెంట్ వేణు తదితరులు పాల్గొన్నారు.



అజ్మీర్ దర్గాకు చాదర్ సమర్పిస్తున్న జేసీ సోదరులు

## అజ్మీర్ దర్గాకు చాదర్ సమర్పించిన జేసీ సోదరులు

**తాడిపత్రి, డిసెంబర్ 23:**
రాజస్థాన్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రం అజ్మీర్‌లో వెలసిన ఖాజా గరీబ్ నవాజ్ దర్గా 814 ఉరుస్ పునస్కరించుకొని మంగళవారం జేసీ సోదరులు శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి, జేసీ పవన్ రెడ్డిలు చాదర్ సమర్పించారు.ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా జేసీ ఫ్యామిలీ తరఫున అజ్మీర్ నందు వెలసిన ఖాజా గరీబ్ నవాజ్ స్వామి వారికి చాదర్ సమర్పించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



జేసీ ప్రభాకర్ రెడ్డిని కలిసిన షకీల్ షఫీ

## జేసీ ప్రభాకర్ రెడ్డిని కలిసిన షకీల్ షఫీ

**తాడిపత్రి, డిసెంబర్ 23:**
మాజీ శాసనసభ్యులు, ప్రస్తుత మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డిని మంగళవారం ఆంధ్రప్రదేశ్ ముతవల్లి సంఘం ప్రెసిడెంట్ షకీల్ షఫీ కలిశారు. భుజానికి శస్త్రచికిత్స అనంతరం తాడిపత్రికి వచ్చిన జేసీ ప్రభాకర్ రెడ్డి ఆరోగ్యం గురించి షకీల్ షఫీ అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మైనారిటీ నాయకులు బాబాజీ, నూర్, ఇషాక్ , నజీర్, నాజు బాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పుష్పాలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి

**తాడిపత్రి, డిసెంబర్ 23:**
పెన్నా నది పరివాహక ప్రాంతంలో వెలసిన చారిత్రాత్మక దేవాలయం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో మంగళవారం శ్రీ బుగ్గరామలింగేశ్వరస్వామికి క్షీరాభిషేకం, అభిషేకాలు గావించి,స్వామి వారికి మహా మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం ప్రత్యేక పుష్పాలతో అలంకరణగావించిన అనంతరం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి భక్తులకు దర్శనమిచ్చారు.



తెలుగోడు



ఎమ్మెల్యే ఎం ఎస్ రాజుని సన్మానించిన టిడిపి నాయకులు

## ఎమ్మెల్యే ఎంఎస్ రాజుని సన్మానించిన టిడిపి నాయకులు

**రోళ్ల, డిసెంబర్ 23 :**

సత్యసాయిజిల్లా అధ్యక్షులుగా నియమితులైన మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజుని రాష్ట్ర వక్కలిగా సాధికార కన్వీనర్ వీఎం పాండురంగప్ప రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కె ఎన్ పల్లి సురేష్, మండల కో క్లస్టర్, మారుతీ ప్రసాద్, మండల బి సి సెల్ ప్రధాన కార్యదర్శి రవికుమార్ లు శాలువా కప్పి పూలమాల తో ఘనంగా సన్మానించారు. అనంతపురంలోని ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు నివాసంలో వారు మంగళవారం కలిసి శుభకాంక్షలు తెలియజేసారు



## నేడు అయ్యప్ప స్వామి మండల పూజ

**రోళ్ల డిసెంబర్ 23 :**

స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం మండ పూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు గురుస్వాములు తెలిపారు. అయ్యప్ప స్వామి మాల ధరించిన భక్తులు భక్తిశ్రద్ధలతో మండల పూజ జరిపించనున్నారు. శ్రీ గణపతి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శ్రీ మాలికపురోత్తమ్మ సమేత శ్రీ అయ్యప్ప స్వామి మండల పూజ కార్యక్రమాన్ని జరిపించడానికి ఏర్పాట్లు చేశారు. అయ్యప్ప స్వామిని ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్ లో ఉంచి మేళతాళాలతో వాయిద్యాల నడుమ మండల కేంద్రంలోని పురవీధుల గుండా ఊరేగించనున్నారు. మండల పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



ఈ పంట నమోదును పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారిని భారతి

## ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలి

### వ్యవసాయ అధికారిని భారతి..

**తనకల్లు, డిసెంబర్ 23:**

తనకల్లు మండల పరిధిలోని టి. సదుం గ్రామంలో 2025 ఈ పంట నమోదు ప్రక్రియ ను వ్యవసాయధికారిని భారతి పరిశీలించారు. రైతులు పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. గ్రామంలో సాగు చేసిన మొక్కజొన్న, వేరుశెనగ పంటలు పరిశీలించి పంటలో వచ్చే తెగుల్ల నివారణ చర్యలు గురించి తెలిపారు. ప్రతి రైతు వారు సాగు చేసిన పంటల వివరాలు సంబంధిత రైతు సేవ కేంద్రం అధికారులను సంప్రదించి నమోదు చేసుకోవాలని తెలియజేశారు.

## బత్తలపల్లి బైపాస్ వద్ద రోడ్డు ప్రమాదం

### కానిస్టేబుల్‌కు తీవ్రగాయాలు

**బత్తలపల్లి, డిసెంబర్ 23 :**

అనంతపురం-కదిరి జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడ్డాడు. మండల కేంద్రమైన బత్తలపల్లి బైపాస్ వైస్ జంక్షన్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు..ధర్మవరం మండలం గొట్లూరు గ్రామానికి చెందిన కానిస్టేబుల్ దాసరి రామాంజనేయులు వ్యక్తిగత పనులపై అనంతపురం వెళ్లి తిరిగి స్వగ్రామానికి ద్విచక్రవాహనంలో వస్తున్నాడు. ఇదే సమయంలో బత్తలపల్లి నుంచి యర్రాయపల్లికి వెలుతున్న ఆటో రాంగ్ రూటులో వచ్చి ద్విచక్రవాహనాన్ని ఢీ కొంది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంలో వెలుతున్న రామాంజనేయులు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే క్షతగాత్రున్ని ఆర్ధిటి ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆనంతపురం తరలించారు. సమాచారం అందుకున్న బత్తలపల్లి పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని వివరాలు ఆరా తీశారు



ప్రమాదంలో గాయపడిన కానిస్టేబుల్ దాసరి రామాంజనేయులు



జలాలపురంలో విశేష పూజలు అందుకుంటున్న పెద్దమ్మతల్లి. వేడుకలకు హాజరైన కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

# అంగరంగ వైభవంగా పెద్దమ్మతల్లి గ్రామదేవర

### నాలుగు రోజులపాటు కన్నుల పండువగా జాతర మహోత్సవం.. తరలివచ్చిన నియోజవర్గ అధికార, ప్రతిపక్ష పార్టీ ముఖ్య నేతలు ..

**బత్తలపల్లి, డిసెంబర్ 23:**

మండలంలోని జలాలపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మ తల్లి గ్రామదేవరా వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా ముగిశాయి. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న ఈ జాతర మహోత్సవంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. కరువు కాటకాలు దరిచేరకూడదని, గ్రామం సుభిక్షంగా, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ గ్రామస్తులందరూ ఐక్యంగా ఈ వేడుకలను నిర్వహించారు. జాతరలో భాగంగా మొదటి మూడు రోజులపాటు పెద్దమ్మతల్లి పురాణ కథ పారాయణం భక్తులను అలరించింది. సోమవారం రాత్రి నిర్వహించిన దేవర పోతుల ఊరేగింపు భక్తి పార్వతీ మధ్య సాగింది. అర్ధరాత్రి అమ్మవారికి బలిదానం సమర్పించి, అనంతరం తెల్లవారుజామున మూడు గంటల వరకు మహిళలు అత్యంత నిష్ఠతో జ్యోతులు, బోనాల సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం ఉదయం నుండి గ్రామస్తులు మేళ తాళాలు, డప్పు వాయిద్యాల మధ్య ఆలయాలను దర్శించుకుని ముక్కులు తీర్చుకున్నారు.

ఈ వేడుకలకు ధర్మవరం నియోజకవర్గ స్థాయిలోని అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కేతిరెడ్డి వెంకటక ృషా?రెడ్డి కి గ్రామ నేతలు చిన్న లింగారెడ్డి, పోతలయ్య, రామక ృష? తదితరులు సాదర స్వాగతం పలికారు. ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఇందులో పాల్గొన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, బిజెపి నేత హరీష్ బాబు కూడా తమ అనుచర వర్గంతో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయా పార్టీల నేతలు ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి వెంకటక ృషా?రెడ్డి వెంట ఓబుళపతి, గొల్లపల్లి రామక ృషా?రెడ్డి, కమతం ఈశ్వరయ్య, చల్లా మహేష్, గుర్రం శ్రీనివాసులురెడ్డి, కోటి సురేష్ కుమార్, బగ్గిరి బయపరెడ్డి,సహా పలువురు సర్పంచులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



వేడుకలకు హాజరైన పరిటాల శ్రీరామ్ బిజెపి నేత హరీష్ బాబు

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి కరెంటోళ్ల జనబాట

### విద్యుత్ శాఖ ఏడి రఘు ..

**అగళి, డిసెంబర్ 23:**

గ్రామాల్లో ప్రజలకు అందించే విద్యుత్ సరఫరాలో ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం "కరెంటోళ్ల జనబాట" కార్యక్రమాన్ని తీసుకువచ్చారని మండల విద్యుత్ శాఖ ఏడి రఘు పేర్కొన్నారు. కరెంటోళ్ల జనబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం అగళి మండలం పరిధిలోని మధూడి గ్రామానికి విద్యుత్ శాఖ ఏడి రఘు తన సిబ్బందితో తరలి వెళ్లారు. అక్కడి ప్రజలతో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని విద్యుత్ సరఫరా లో సమస్యలను పరిష్కరించి, నాణ్యమైన నిరంతరాయ విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వము ప్రతి మంగళవారం,శుక్రవారం ఎంపిక చేసిన గ్రామాలలో విద్యుత్ శాఖ అధికారులు పరిశీలిస్తామని ఏమైనా సమస్యలు ఉంటే తమ ద ృష్టికి తీసుకురావాలని అన్నారు.ముఖ్యంగా 11 కేవీ, ఎల్ టి లైన్ లో వ్యవసాయ విద్యుత్తు లైన్ల పరిశీలన,క్రిందకు వేలాడే విద్యుత్ తీగలను సరి చేయడం, వాలిపోయే స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభాల గుర్తింపు,తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్సార్మేర్ దిమ్మెలను ఎత్తును పెంచడం లేదా ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం, మధూడి గ్రామంలోని ప్రజలు వివిధ రకాల విద్యుత్ సమస్యలను అధికారులు దృష్టికి రావడంతో వాటిని ఆన్లైన్లో నమోదు చేసి పంపినట్లు ఏడి రఘు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి రఘు తో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది సీనియర్ లైన్మెన్ లు చంద్రప్ప, ఉమాపతి, జేఎల్ఎం డి తిప్పేస్వామి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



కరెంటోళ్ళ జన బాటలో పాల్గొన్న ఏడి రఘు



కరెంట్ బిల్లులను పరిశీలిస్తున్న ఏడీ రఘు. సమస్యలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న విద్యుత్ అధికారులు.

# ముక్కోటి ఏకాదశి మహోత్సవం దివ్యశోభ

### సూర్యచంద్ర అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ఉత్తర ద్వారం దర్శనం.. అరుదైన ఆధ్యాత్మిక అనుభూతి..

**ముదిగుబ్బ, డిసెంబర్ 23:**

కలియుగ భక్తులకు వరంగా నిలిచిన ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని, ముదిగుబ్బ మండలం పాత ఊరులో వెలసిన పురాతన శ్రీ సూర్యచంద్ర అభయ ఆంజనేయ స్వామి ఆలయం ముక్కోటి ఏకాదశి కి దివ్య కాంతులతో వెలిగిపోనుంది. ఈ పవిత్ర పర్వదినాన్ని మరింత విశేషంగా నిలిపేలా, ఆలయ చరిత్రలోనే తొలిసారిగా ఉత్తర ద్వారం దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయడం భక్తులను పరవశింపజేస్తోంది.

**ఉత్తర ద్వారం దర్శనం – పుణ్యఫలాల ప్రవాహం...**

శాస్త్రోక్తంగా ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేయడం వల్ల సకల పాప విమోచనం, ఆరోగ్యం,ఐశ్వర్యం, మనశ్శాంతి, ఆంజనేయ స్వామి అనుగ్రహం లభిస్తాయనే అచంచల విశ్వాసం భక్తుల్లో నెలకొంది. ఈ అరుదైన అవకాశం కోసం వివిధ మండలాలలోని గ్రామాల నుండి భక్తులు తరలివచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. 29వ తేదీ రాత్రి నుంచి వేకుజాము వరకు దివ్య కైంకర్యాలు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. వాటిలో ముఖ్యంగా సుప్రభాత సేవ, విశేష అభిషేకాలు, అలంకార సేవ, హనుమాన్ చాలీసా పారాయణ, ప్రత్యేక నైవేద్యాలు, మహా హారతి వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను దివ్యానందంలో ముంచెత్తనున్నట్లు ఆలయ పురోహితులు తిరుచానూరు రంగాచార్యులు తెలిపారు

**. భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు ..**

భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆలయ అభివృద్ధిలో భాగంగా విశాలమైన షెడ్లుక్రమబద్ధమైన దర్శన క్యూలు, త్రాగునీరు, వెలుతురు, పరిశుభ్రత, వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ వెల్లడించింది. ఎక్కడా అసౌకర్యం కలగకుండా స్వఛరేద సేవకులు నిరంతరం సేవలందించనున్నారని ఆలయ కమిటీ అధ్యక్షులు గోనుగుంట్ల రామాంజనేయులు తెలిపారు.

**ఆంజనేయ స్వామి ఆశీస్సులతో శుభఫలితాల విశ్వాసం**

ముక్కోటి ఏకాదశి రోజున స్వామివారి ఉత్తర ద్వారం దర్శనం చేయడం వల్ల కుటుంబ సౌఖ్యం, వ ృత్తి అభివృద్ధి, ఆరోగ్య పరిరక్షణ, ఆత్మీయ శాంతి లభిస్తాయని భక్తుల అచంచల విశ్వాసం. ముదిగుబ్బ పాతఊరు ప్రజలతో పాటు మండలంలోని అన్ని గ్రామాల భక్తులు 29వ తేదీ రాత్రి, 30వ తేదీ వేకుజామున శ్రీ సూర్యచంద్ర అభయ ఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించి, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉత్తర ద్వారం ప్రవేశాన్ని పొంది, స్వామివారి అపార క ృపకు పాత్రులు కావాలని గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.



ధనుర్మాసంలో పూజలు అందుకుంటున్న గోదా రంగనాథ స్వామి



పూజలు అందుకుంటున్న సూర్యచంద్ర అభయాంజనేయ స్వామి రూపుదిద్దుకుంటున్న నూతన విగ్రహాలు



ముస్తూరు సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న డివిజనల్ అభివ ృద్ధి అధికారి

## సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం వద్దు

### డివిజనల్ అభివ ృద్ధి అధికారి జనార్ధన్ రావు

**బత్తలపల్లి, డిసెంబర్ 23:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని డివిజనల్ అభివ ృద్ధి అధికారి జనార్ధన్ రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రమైన బత్తలపల్లి లోని మండల పరిషత్ కార్యాలయంలో డివిజనల్ అధికారి జనార్ధన్ రావు వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి ఆయా శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకుంటూ వాటిని సక్రమంగా అమలు అయ్యేలా చూడాలని వారికి సూచించారు. అంతకుమునుపు ఈదుల ముష్టురు పంచాయతీ కేంద్రంలో సచివాలయాన్ని సందర్శించారు.అక్కడ నిర్మిస్తున్న షెడ్డు, నిర్వహిస్తున్న సర్వేలను పంచాయతీ కార్యదర్శితో అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహా నాయుడు,డిప్యూటీ ఎంపీడీవో క్రిష్టప్ప,గ్రామ సచివాలయాల అధికారి రామ్మోహన్ నాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎన్పీకుంట మండల తెలుగు యువత అధ్యక్షుడిగా రాజశేఖర్ యాదవ్

### ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు కృతజ్ఞతలు..

కదిరి / ఎన్పీకుంట, డిసెంబర్ 23:

నంబులపూలకుంట మండల తెలుగు యువత అధ్యక్షుడిగా రాజశేఖర్ యాదవ్ ను నియమించిన సందరరేగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీపై నమ్మకంతో, యువతకు అవకాశాలు కల్పిస్తూ తనకు బాధ్యత అప్పగించినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా గుర్తింపు పొందిన కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌ను గజమాలతో ఘనంగా సన్మానించారు. పార్టీ బలోపేతం, యువ శక్తిని సమీకరించడంలో ఎమ్మెల్యే చేస్తున్న క ృషి ఆదర్శప్రాయమని రాజశేఖర్ యాదవ్ కొనియాడారు. తన నియామకానికి సహకరించిన మాజీ మండల కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు, ఎన్పీ కుంట మండల కన్వీనర్ శ్రీరాములు నాయుడు, మండల క్లస్టర్ ఇన్‌చార్జి దండే రవికి ప్రత్యేకంగా క ృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కార్యక్రమానికి సహకరించిన పంచాయతీ స్థాయి నాయకులకు పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు, విజయకుమార్ యాదవ్, వేణుగోపాల్ యాదవ్, రత్నమయ్య, రామక ృష?, ప్రతాప్ రెడ్డి, పోమే నాయక్, శంకర్, వెంకటస్వామి, రెడ్డప్ప, సుధాకర్, రాజేష్ యాదవ్, ఆంజనేయులు, బయప్ప యాదవ్, విజయ్, రితిన్, నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు. భవిష్యత్తులో పార్టీ అభివ ృద్ధి, యువత సమస్యల పరిష్కారానికి నిరంతరం క ృషి చేస్తానని రాజశేఖర్ యాదవ్ తెలిపారు.



ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## ఎమ్మెస్ రాజు స్వాగత కార్యక్రమానికి తరలిరండి

### మడకశిర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రత్నశ్రీ చంద్రశేఖర్ గుప్తా

**అమరాపురం డిసెంబర్ 23.**

ఈనెల 24న మడకశిర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని మడకశిర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రత్నశ్రీ చంద్రశేఖర్ గుప్తా పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ఎంపిక అయిన టిటిడి పాలకమండలి సభ్యులు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మొట్టమొదటిసారిగా మడకశిరకు విచ్చేయుచున్న సందర్భంగా ఆయనకు స్వాగతం పలకడానికి అమరాపురం మండలం నుండి అధిక సంఖ్యలో తెలుగు శ్రేణులు హాజరు కావాలని మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రత్నశ్రీ చంద్రశేఖర్ గుప్తాలి కోరారు. ఈనెల 24 బుధవారం 10 గంటలకు మడకశిర పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.



## వక్తృత్వ పోటీలో కుసుమశ్రీ ప్రతిభ

**అగళి, డిసెంబర్ 23 :**

గుడిబండ మండలం మహాత్మా జ్యోతిబా బాలికల గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అగళి మండలం డొక్కలపల్లి గ్రామానికి చెందిన ఐజి కుసుమశ్రీ జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన వక్తృత్వ పోటీలో మండల స్థాయిలో ప్రథమ, జిల్లా స్థాయిలో తృతీయ స్థానంలో తన ప్రతిభ కనబరచింది. దీంతో ప్రతిభకు జిల్లా స్థాయి పుట్టపర్తిలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జిల్లా విద్యాశాఖధికారి క ృష?ప్ప చేతుల మీదుగా ప్రశంస పత్రం, నగదును అందజేశారు.పాఠశాలలో మంచి ప్రతిభ కనబరచడానికి ప్రోత్సహం అందించిన సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు రమ తో పాటు విద్యార్థిని కుసుమశ్రీ ని ప్రిన్సిపాల్ వరలక్ష్మి తో పాటు ఉపాధ్యాయ బ ృందం, అభినందించారు.



ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న ఐజీ. కుసుమ శ్రీ



ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న ఐజీ. కుసుమ శ్రీ



గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న కలెక్టర్ సిరి

# ఇంటి నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**ఆదోని, డిసెంబర్ 23:**
రూఫ్ లెవెల్, రూఫ్ కాస్ట్ స్థాయిలో ఉన్న ఇంటి నిర్మాణాల పై ప్రత్యేక దృష్టి సారించి వాటిని పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. మంగళవారం కోసిగి మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం – 4ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హౌసింగ్ కి సంబంధించి రూఫ్ లెవెల్, రూఫ్ కాస్ట్ స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాల లబ్ధిదారులతో మాట్లాడి వారిని మోటివేషన్ చేసి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ను ఆదేశించారు.. అదే విధంగా కోసిగి మండల కేంద్రంలో ఉన్న హౌసింగ్ లే ఔట్ లో అని మౌలిక సదుపాయాలు ఉన్నాయా అని కలెక్టర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ను అడిగి తెలుసుకున్నారు.. ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి తనిఖీలు చేసే సమయంలో ఎటువంటి సమస్యలు గుర్తిస్తున్నారు, పారిశుధ్యం ఏ విధంగా ఉంది, మధ్యాహ్న భోజనం ఏ విధంగా ఉంటోంది అని కలెక్టర్ సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు..

బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి పిల్లల తల్లి తండ్రులకి, పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ మహిళా పోలీసు ని ఆదేశించారు.. అదే విధంగా మంచి స్పర్శ, చెడు స్పర్శ, వ్యక్తిగత పరిశుభ్రత మీద కూడా అవగాహన కల్పించాలని కలెక్టర్ మహిళా పోలీసు ని ఆదేశించారు.. విద్యార్థులతో ఫ్రెండ్లీ గా ఉండాలని, వారికి ఏ సమస్య ఉన్నా మీ దగ్గరికి వచ్చి చెప్పే విధంగా వారితో సన్నిహితంగా ఉండాలని కలెక్టర్ మహిళా పోలీసు కు సూచించారు.. ప్రతి రోజు సర్వీస్ లకు సంబంధించి ఎన్ని దరఖాస్తులు వస్తున్నాయని కలెక్టర్ డిజిటల్ అసిస్టెంట్ ని అడిగి తెలుసుకున్నారు.. ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు..

హౌస్ ట్యాక్స్ కలెక్షన్ పై ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ పంచాయతీ కార్యదర్శి ని ఆదేశించారు.. చెత్త సేకరణ ప్రతి రోజు కలెక్ట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా వీధి దీపాలు వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పంచాయతీ కార్యదర్శి ని ఆదేశించారు...త్రాగునీటి సరఫరా లో ఎటువంటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారిని ఆదేశించారు.. పైప్ లైన్, మోటార్ మరమ్మతులు ఏమైనా ఉంటే వెంటనే చేయించాలన్నారు..

ముందుగా కోసిగి మండలంలోని చింతకుంట గ్రామములో ఇంటి-ఇంటి చెత్త సేకరణ, త్రాగునీరు, వీధి దీపాల సదుపాయాలపై కలెక్టర్ ప్రజలతో సంభాషించారు.. వారానికి ఎన్ని రోజులు చెత్త సేకరణ కోసం పారిశుధ్య సిబ్బంది వస్తున్నారని, పెన్షన్ ఇచ్చే సమయంలో సచివాలయ సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నారా అని ఆరా తీశారు.. ప్రతి రోజు చెత్త సేకరణ కొరకు పారిశుధ్య సిబ్బంది వస్తున్నారని, పెన్షన్ ఇచ్చే సమయంలో సచివాలయ సిబ్బంది డబ్బులు వసూలు చేయడం లేదని ప్రజలు కలెక్టర్ కు వివరించారు. అంగన్వాడీ కేంద్రం నిర్మాణం పూర్తి అయ్యే దశలో ఉందని సంబంధిత కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇంటి పట్టాలు కావాలని ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ పిడి చిరంజీవి, డీపీఓ భాస్కర్, కోసిగి తహసిల్దార్ వేణుగోపాల్ శర్మ, తదితరులు పాల్గొన్నారు..

# సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

**భవిష్య తరాలకు సారవంతమైన భూమిని అందిద్దాం**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి..**

**ఆదోని, డిసెంబర్: 23**
భవిష్య తరాలకు సారవంతమైన భూమిని అందించాలంటే సేంద్రియ వ్యవసాయ విధానాలను విస్తృతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి స్పష్టం చేశారు. రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం వల్ల భూమి ఆరోగ్యం దెబ్బతింటుందని, దీర్ఘకాలిక వ్యవసాయాభివృద్ధికి సేంద్రియ సాగు అత్యంత కీలకమని పేర్కొన్నారు. మంగళవారం కోసిగి మండలం చింతకుంట గ్రామంలో రైతు నారాయణ సాగు చేస్తున్న ఉల్లి, వేరుశనగ పంటలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, సాగు విధానాలు, పెట్టుబడి, దిగుబడి, మార్కెట్ అవకాశాలపై రైతుతో వివరంగా చర్చించారు. ఈ సందర్భంగా రైతు నారాయణ మాట్లాడుతూ ఉల్లి పంటకు ఎకరానికి సుమారు రూ.50 వేల వరకు ఖర్చు అవుతుందని, సగటున 80 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని తెలిపారు. మార్కెట్‌లో అనుకూల ధర లభిస్తే ఎకరానికి రూ.లక్ష వరకు ఆదాయం సాధ్యమవుతుందని వివరించారు. అలాగే వేరుశనగ పంటకు ఎకరానికి రూ.30 వేల వరకు ఖర్చుతో 7 నుండి 8 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని, పంట అవశేషాలను పశువుల మేతకు కూడా వినియోగిస్తున్నామని తెలిపారు. సేంద్రియ వ్యవసాయం వల్ల భూమి ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా పంటల నాణ్యత పెరిగి, మార్కెట్‌లో మంచి ధరలు లభించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని కలెక్టర్ తెలిపారు. సూక్ష్మ సాగునీటి విధానాల్లో భాగమైన డ్రిప్ ఇరిగేషన్ ద్వారా తక్కువ నీటితో ఎక్కువ విస్తీర?ంలో సాగు చేయవచ్చని, నీటి వినియోగంలో గణనీయమైన పొదుపుతో పాటు దిగుబడులు పెరుగుతాయని పేర్కొన్నారు. తక్కువ వర్షపాతం ఉన్న ప్రాంతాల్లో డ్రిప్, స్ప్రింక్లర్ వంటి విధానాలు రైతులకు ఎంతో ప్రయోజనకరమని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను పూర్తిస్థాయిలో వినియోగించుకొని ప్రతి రైతు సూక్ష్మ సాగునీటి పద్ధతుల వైపు మళ్లాలని సూచించారు.

అదేవిధంగా వ్యవసాయానికి అనుబంధంగా పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవడం ద్వారా రైతులకు అదనపు ఆదాయ వనరులు ఏర్పడతాయని కలెక్టర్ తెలిపారు. పశుపోషణ, పాల ఉత్పత్తి, పశువుల ఆరోగ్య సంరక్షణ, మేత నిర్వహణ అంశాలపై పశుసంవర్ధక శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. వ్యవసాయం, సేంద్రియ సాగు, సూక్ష్మ సాగునీటి విధానాలు, పాడి పరిశ్రమ సమన్వయంతో అమలైతే రైతుల ఆదాయం పెరిగి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన అన్నారు. రైతులు సంప్రదాయ అనుభవంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించి, ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకొని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వేణు గోపాల్ శర్మ, ఎంపీడీవో మెహబూబ్ భాష్, హార్టికల్చర్, అగ్రికల్చర్, శాఖలకు చెందిన అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సిరి

# గృహ నిర్మాణాలలో వేగం పెంచాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**

**ఆదోని, డిసెంబర్ 23:**
ప్రభుత్వం చేపట్టిన గృహ నిర్మాణ పథకాలను వేగవంతంగా అమలు చేసి, ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కోసిగి మండలంలోని నేల కోసిగి గ్రామంలో ఏర్పాటు చేసిన హౌసింగ్ లేఅవుట్‌ను కలెక్టర్ క పరిశీలించి, గృహ నిర్మాణాల పురోగతిపై సంబంధిత అధికారులు, లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న నిర్మాణ పనులను గురించి వివరంగా తెలుసుకున్నారు. గ్రామంలో మొత్తం 71 గృహాలు మంజూరు కాగా, వాటిలో 59 గృహాలు బేస్‌మెంట్ స్థాయికి చేరుకున్నాయని, 3 గృహాలు రూఫ్ లెవెల్‌లో ఉండగా, 5 గృహాలు ఆర్‌సి స్థాయిలో ఉన్నాయని తెలిపారు. మిగిలిన గృహాల నిర్మాణాన్ని కూడా వేగవంతం చేసి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులో పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే హౌసింగ్ కాలనీలో లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులు కల్పించాలన్నారు. ముఖ్యంగా వీధి దీపాల ఏర్పాటు, రహదారులు, తాగునీరు, డ్రెయినేజ్ వంటి ప్రాథమిక సదుపాయాలను సమయానుకూలంగా పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.

# కబడ్డీ టోర్నమెంట్ విజేత గంగాభవాని జట్టు

## రన్నరప్‌గా జగ్గాపురం జట్టు..

**పెద్దకడబూరు, డిసెంబర్ 23 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో క్రిస్టమస్ పండుగ సందర్భంగా జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ టోర్నమెంట్ విజేతగా చిన్నతుంబళం గ్రామానికి చెందిన గంగాభవాని జట్టు విజేతగా నిలిచింది. రన్నరప్ గా జగ్గాపురం జట్టు నిలిచింది. మూడవ స్థానంలో చిన్నతుంబళం గ్రామ జెడ్పీ పాఠశాల విద్యార్థుల జట్టు నిలిచింది. మంగళవారం ఫైనల్ మ్యాచ్ గంగాభవాని, జగ్గాపురం జట్ల మధ్య హోరాహోరీగా జరిగింది. జగ్గాపురం జట్టుపై చిన్నతుంబళం గంగాభవాని జట్టు విజయం సాధించింది. కబడ్డీ టోర్నమెంట్ విజేత గంగాభవాని జట్టుకు మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తరుపున మాజీ ఎంపీటీసీ కేపీ యల్లప్ప, వైసీపీ వాలెంటీర్ విభాగం మండల అధ్యక్షులు నరసింహ ఆచారి రూ. 20,016 నగదు అందజేశారు. రన్నరప్ గా నిలిచిన జగ్గాపురం జట్టుకు వైసీపీ యువజన విభాగం తాలూకా అధ్యక్షులు నరవ రాజశేఖర్ రూ. 10,016 నగదును అందజేశారు. మూడవ స్థానంలో నిలిచిన చిన్నతుంబళం గ్రామ జెడ్పీ పాఠశాల జట్టుకు మాజీ ఎంపీటీసీ, వైసీపీ రైతు విభాగం తాలూకా అధ్యక్షులు కేపీ యల్లప్ప రూ. 5,016 నగదును అందజేశారు. ఆర్గనైజర్లు సునీల్, అజయ్, దేవరాజు, యువరాజు, విజయ్, వార్నర్ దాతలను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బ్రహ్మయ్య ఆచారి , చెవుల లక్ష్మన్న, లింగన్న గౌడ్, సోమప్ప గౌడ్, బోయ కడబూరి, బొడ్డన్న, మదిరి రాముడు, ప్రభుదాస్, వలి బాషా, మల్లయ్య, ఉసేనప్ప, కమ్మరి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



కబడ్డీ టోర్నమెంట్ విజేత గంగాభవాని జట్టుకు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తరపున రూ. 20,016 నగదు అందజేస్తున్న దృశ్యం





రన్నరప్ గా నిలిచిన జగ్గాపురం జట్టుకు వైసీపీ నేత నరవ రాజశేఖర్ రెడ్డి రూ. 10,016 నగదు అందజేస్తున్న దృశ్యం
మూడవ స్థానంలో నిలిచిన జెడ్పీ పాఠశాల జట్టుకు వైసీపీ నేత కేపీ యల్లప్ప రూ. 5,016 నగదు అందజేస్తున్న దృశ్యం

# బిసి బాలుర వసతి గృహం నిర్వహణ పట్ల కలెక్టర్ ఆగ్రహం

## వార్డెన్ గోపాల్, వాచ్‌మన్ రామయ్యపై చర్యలు .. అసిస్టెంట్ బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్‌కు షోకాజ్ నోటీస్ జారీ

**ఆదోని, డిసెంబర్ 23:**
వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ సమీకృత బాలుర వసతి గృహం నిర్వహణ పట్ల జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. వసతి గృహంలో సక్రమంగా భోజనం అందించినందుకు వార్డెన్ గోపాల్, విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిసున్నందుకు వాచ్మెన్ రామయ్య ల మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని, పర్యవేక్షణ సక్రమంగా చేయని అసిస్టెంట్ బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్ కు షో కాజ్ నోటీస్ జారీ చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి బీసీ సంక్షేమ అధికారిని ఆదేశించారు . మంగళవారం కోసిగి మండల కేంద్రంలోని వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ సమీకృత బాలుర వసతి గృహ సముదాయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముందుగా పిల్లలతో మాట్లాడుతూ భోజనం ఏ విధంగా ఉంటోంది, మెనూ ప్రకారం రోజు ఏ భోజనం అందిస్తున్నారో తెలుసా అని పిల్లలను ఆరా తీశారు..మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని, చికెన్ తక్కువ పరిమాణం లో ఇస్తున్నారని, అరటిపండు ఇవ్వడం లేదని, ఆదివారం రోజు టిఫిన్ చాలా ఆలస్యంగా పెడతారని, బాత్రూమ్ లు శుభ్రంగా ఉండవని, లైట్, ఫ్యాన్ లు సరిగా పని చేయవని, డార్మిటరి డోర్ లు, విండో లు ఊడిపోయే స్థితిలో ఉన్నాయని, వాచ్మెన్ దురుసుగా ప్రవర్తిస్తున్నాడని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. కలెక్టర్ డార్మిటరీని పరిశీలిస్తూ లైట్, ఫ్యాన్ లు సరిగా పని చేయడం లేదని గమనించారు. అలాగే డార్మిటరి డోర్ లు, విండో లు ఊడిపోయే స్థితిలో ఉన్నట్లు, టాయిలెట్ లు అశుభ్రంగా, దుర్వాసన వస్తున్నట్లు గమనించి, బీసీ సంక్షేమ శాఖ అధికారి తో ఫోన్ లో మాట్లాడి, రేపు వచ్చి వాటిని వెరిఫై చేసి వారం రోజుల్లో మరమ్మతులు చేయించి తనకు ఫోటో లను పంపించాలని కలెక్టర్ బీసీ సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సిరి

అనంతరం వంట గదిని పరిశీలిస్తూ మెనూ ప్రకారం విద్యార్థులకు ఎందుకు భోజనం అందించడం లేదని, ఇదే స్థానంలో మీ పిల్లలు ఉంటే ఇదే విధంగా చేస్తారా? పిల్లలకి ఇచ్చే పాలలో నీటిని అధికంగా కలిపి ఇస్తారా, చికెన్ కొంచెమే పెట్టడం ఏంటని, అరటిపండు ఎందుకు ఇవ్వడం లేదని కలెక్టర్ వంట సిబ్బంది పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు... సంబంధిత వంట సిబ్బందిని వెంటనే మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఫోన్ ద్వారా బీసీ సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు...నిర్లక్ష్యానికి బాధ్యులైన వార్డెన్ గోపాల్ ను రీప్లేస్ చేసి అతని మీద కూడా కఠినమైన చర్యలు తీసుకోవాలని, పిల్లలతో దురుసుగా ప్రవర్తిసున్న వాచ్ మెన్ రామయ్య ను టెర్మినేట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అదే విధంగా పర్యవేక్షణలో విఫలమైన అసిస్టెంట్ బీసీ సంక్షేమ శాఖ అధికారికి షో కాజ్ నోటీస్ లు జారీ చేయాలని కలెక్టర్ మొబైల్ ఫోన్ ద్వారా బీసీ సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు.. వసతి గృహం వెనుక వైపు డ్రైనేజ్ వాటర్ నిల్వ ఉందని, వెంటనే క్లీన్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహాల నిర్వహణలో ఎలాంటి అలసత్వం సహించబోమని, విద్యార్థుల భద్రత, సంక్షేమం పట్ల అధికారులు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.. లేని యెడల సంబంధిత అధికారులు కఠినమైన చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీపీఓ భాస్కర్, కోసిగి తహసిల్దార్ వేణుగోపాల్ స్వామి, ఎంపిడిఓ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు..







మరుగుదొడ్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ సిరి. విద్యార్థుల నిద్రపోయే హాలును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ . వంటగదిని పరిశీలిస్తున్న

# వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేంతవరకు పోరాడుతాం

## జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్ ..

**పెద్దకడబూరు, డిసెంబర్ 23 :**
వాల్మికులను ఎస్టీ జాబితాలో చేర్చేంతవరకు పోరాటం కొనసాగిస్తామని ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్, వాల్మీకి బోయ సంఘం మండల అధ్యక్షులు మొట్రు రామాంజనేయులు అన్నారు. మంగళవారం పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నకడబూరు గ్రామంలో వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి నాయుడు ఆదేశాల మేరకు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకి బోయలు విద్య, ఉపాధి రాజకీయ రంగాల్లో చాలా వెనుకబడి ఉన్నారన్నారు. నాయకులు వాల్మికులను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నారే గానీ ఎలాంటి పనులు జరగడంలేదని ఆరోపించారు. వాల్మికులకు రిజర్వేషన్లు వస్తే తప్ప రాజకీయంగా ఎదగలేమన్నారు. వాల్మికులను ఎస్టీ జాబితాలో చేర్చేంతవరకు యువత ఉద్యమాన్ని ఉదృతం చేసి మన హక్కులను సాధించుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం మండల, గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా గురుప్రసాద్, గిడ్డయ్య, సహాయ కార్యదర్శిగా వీరేష్ లను ఎన్నుకున్నారు. అలాగే గ్రామ కమిటీ అధ్యక్షులుగా బోయ లింగమూర్తి, ఉపాధ్యక్షులుగా నరసన్న, ప్రధాన కార్యదర్శిగా హనుమంతులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఆరేకల్లు వీరారెడ్డి, నాయకులు మదిరె దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



వాల్మీకి బోయ మండల కమిటీకి ఎన్నిక పత్రాలను అందజేస్తున్న దృశ్యం



వాల్మీకి బోయ సంఘం నేతలను సన్మానిస్తున్న దృశ్యం



చిరుత కళేబరం

# రైలు కిందపడి చిరుత మృతి

**మృతదేహం అటవీశాఖ అధికారులకు అప్పగింత**

**ఆదోని, డిసెంబర్ 23:**
కుప్పగల్లు రైల్వే స్టేషన్ సమీపంలో సోమవారం రాత్రి చిరుత పులి రైలు కిందపడి మృతి చెందింది. చిరుత మృతదేహం రెండు భాగాలుగా విడిపోయింది. రైల్వే పోలీసులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. చిరుత కళేబరాన్ని రైల్వే శాఖ పోలీసు అధికారులు, అటవీ శాఖ అధికారులు పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిర్వహించారు.



ఫారెస్ట్ అధికారులకు అప్పగిస్తున్న చిరుత కళేబరం

# శ్రీ గంగాభవానీకి పాలాభిషేకం

**ఆదోని, డిసెంబర్ 23:**
ఆదోనిలో వెలసిన శ్రీ గంగాభవాని దేవాలయంలో ఆలయ అర్చకులు సత్యనారాయణ స్వామి, మధుసూదన్ రావులు అమ్మవారికి పాలాభిషేకం గావించారు. అనంతరం అమ్మవారిని పూలదండలతో అలంకరించడం జరిగింది. మంగళవారం చేసినటువంటి అమ్మవారి అలంకరణ దివ్యమూర్తి దర్శనాన్ని భక్తులు చూచి తరించారు.



# పదిలో వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక పటిష్టంగా అమలు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి..**

**ఆదోని, డిసెంబర్ 23:**
పదవ తరగతి లో వంద శాతం ఉత్తీర?త సాధించేలా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులను ఆదేశించారు.

మంగళవారం మంత్రాలయం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు..మధ్యాహ్న భోజనం రుచి చూసి నాణ్యతను పరిశీలించారు జిల్లా కలెక్టర్ పదవ తరగతి లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని ఆరా తీశారు.. మొత్తం 918 మంది పదవ తరగతి విద్యార్థులు చదువుతుండగా, 24 మంది విద్యార్థులు డ్రాప్ అవుట్ అయినట్లు ఉపాధ్యాయులు కలెక్టర్ కు వివరించారు. వలస వెళ్లిన 24 మంది విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పించి, వారు తప్పనిసరిగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల్లో అభ్యసన లోపాలను గుర్తించి, వెంటనే పరిష్కరించేలా కృషి చేయాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు.. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ, విద్యార్థి దశలోనే స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరుచుకుని, దానికి అనుగుణంగా రోజువారీ క్రమశిక్షణతో సాధన చేయాలని కలెక్టర్ సూచించారు. కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పేర్కొంటూ, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని విద్యార్థులకు ప్రేరణ కలిగించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం రుచికరమైన, పోషక విలువలు కలిగిన మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతతో అందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.భోజన పథకం అమలులో ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ రుచి చూసి పరిశీలించారు. రోజుకు ఎంత మంది విద్యార్థులకు భోజనం తయారు చేస్తున్నారని ప్రశ్నించగా, సుమారు వెయ్యి మంది విద్యార్థులకు ప్రతిరోజూ మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని అధికారులు తెలిపారు.



భోజనం చేస్తున్న కలెక్టర్ సిరి

# ప్రొద్దుటూరులో ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

## అన్నదాత విలువలను చెప్పిన రైతు బాలాంజనేయరెడ్డి..

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 23 :**
ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె గ్రామంలో ఉన్న ప్రైవేటు విద్యా సంస్థ శ్రీ చైతన్య ఇంగ్లీషు మీడియం పాఠశాల (సీబీఎస్ బ్రాంచ్)లో జాతీయ రైతు దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎర్రగుంట్లకు చెందిన బాలాంజనేయరెడ్డి, మైదుకూరుకు చెందిన శివశంకర్ అనే రైతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతు బాలాంజనేయరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. అలాగే రైతు విలువలు, పంటలకు సంబంధించిన అంశాలపై విద్యార్థులు చక్కగా రైతు వేషధారణలో నటించి అందరినీ అలరించారు. ఈ సందర్భంగా రైతు బిడ్డ బాలాంజనేయ రెడ్డి మాట్లాడుతూ రైతు అంటే వ్యవసాయం చేసే వ్యక్తి, పంటలు పండించడం, పశువులను పెంచడం ద్వారా ఆహారం, ముడిసరుకులను ఉత్పత్తి చేస్తారన్నారు. సమాజానికి ఆహారం అందించడంలో వీరి పాత్ర చాలా ముఖ్యమైందన్నారు. వీరు భూమిని దున్నడం, విత్తనాలు నాటడం, నీరు పెట్టడం, పశువులను చూసుకోవడం వంటి పనులను చేస్తూ, దేశ ఆహార భద్రతకు వెన్నెముకగా నిలుస్తారని విద్యార్థులకు అర్థం అయ్యేలా వివరించారు. రైతులు దేశానికి వెన్నముక లాంటి వాళ్ళు అని ,అందరికీ అన్నం పెట్టే రైతు గురించి విద్యార్థులు చక్కగా రైతుల వేషధారణలతో అలరించారని ఆయన తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో రైతుల పట్ల గౌరవం, వ్యవసాయం పట్ల అవగాహన పెంచుతాయని పేర్కొన్నారు. మరో ముఖ్య అతిథి రైతుల జీవన విధానం, వ్యవసాయ ప్రాధాన్యతపై తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకుని విలువైన సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం నాగిరెడ్డి, ప్రిన్సిపాల్ తమాలి పొద్దార్, డీన్ నవీన్ కుమార్, ఇన్‌చార్జ్ స్రవంతి, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రైతు బాలాంజనేయరెడ్డి


రైతులను సత్కరిస్తున్న పాఠశాల సిబ్బంది


వాహనాలుతనిఖీ చేస్తున్న అట్లూరు ఎస్సై నాగకీర్తన

# వాహనాల తనిఖీ

## అట్లూరు ఎస్సై నాగకీర్తన..

**అట్లూరు డిసెంబర్ 23:**
రోడ్డు భద్రత, ప్రజల రక్షణ కోసం అట్లూరు పోలీసులు మంగళవారం బద్వేల్ -కడప ప్రధాన రహదారి, పోలీస్ స్టేషన్ సమీపం లో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యమని, నేరాలను, చట్ట ఉల్లంఘనలను అరికట్టడానికి నిత్యం తనిఖీలు జరుగుతాయని అట్లూరు ఎస్సై నాగ కీర్తన తెలిపారు. చట్టబద్ధమైన పత్రాలు ఉన్నవారికి ఇబ్బంది కలగకుండా చూస్తున్నామని, లైసెన్స్, రిజిస్ట్రేషన్, హెల్మెట్, సీటు బెల్ట్ వాడకాన్ని పరిశీలిస్తున్నామని, మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పుల్లయ్య, భాస్కర్, చంద్ర, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# 26న వీరారెడ్డి వర్ధంతి

## మహా నాయకుడు ఘన నివాళులు అర్పిద్దాం
## టిడిపి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు ఝాన్సీ..

**బద్వేల్. డిసెంబర్ 23:**
బిజి వేముల వీరారెడ్డి బద్వేల్ నియోజకవర్గానికి పెద్దదిక్కు. వీరారెడ్డి అంటే బద్వేల్ బద్వేల్ అంటే వీరారెడ్డి అన్న విధంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన ఎంతగానో కృషి చేశారు. ఆయన బాటలోనే శ్రీమతి కొండ్రెడ్డి విజయమ్మ కృషి చేస్తున్నారు. వీరారెడ్డి స్వర్గస్తులయ్యి 25 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ జిల్లా నాయకులు రాష్ట్ర నాయకత్వం ఆయన సేవలను స్మరించుకుంటోంది. ఈనెల 25వ తేదీన వీరారెడ్డి 25వ వర్ధంతి నిర్వహిస్తున్నరు. ఆయన ఏర్పాటుచేసిన విద్యా సంస్థ 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటోంది. అలాగే విజయమ్మ ఎమ్మెల్యే అయి 25 సంవత్సరాలు పూర్తవుతోంది. పెద్దాయన వర్ధంతి కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు ఘన నివాళి అర్పించాలని టిడిపి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు ఝాన్సీ పిలుపునిచ్చారు.



# మానవసేవే మాధవ సేవ

## ఐదు సంవత్సరాలుగా అన్నదానం..

**దువ్వూరు, డిసెంబర్ 23:**
తల్లిదండ్రుల పోషణే భారం అనుకునే ఈరోజుల్లో సమాజ సేవే పరమావధిగా భావించి ఒక సాధారణ చిరు వ్యాపారం చేసుకునే చిన్న ముగివాళ్ళ రాముడు ఐదు సంవత్సరాలుగా నిరంతరాయంగా 100 నుండి 150 మంది సాధువులకు సంగటిముద్ద అనే మహత్తర కార్యక్రమాన్ని దువ్వూరు పట్టణం నందు ప్రారంభించి ప్రతి మంగళవారం మధ్యాహ్నం పూట బిక్షాటన చేసే సాధువులకు, దివ్యాంగులకు, ఒక పూట కడుపు నింపడం అందరి ప్రశంసలు పొందుతున్నారు. ఈ ప్రయత్నంలో బాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినంద నీయంమని పలువురు కోనియాడారు. మంగళవారం రోజు దాతల సహాయంతో 200 మంది సాధువులకు వస్త్రాలను పంపిణీ చేసి, పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వస్త్ర దానం పంపిణీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ సలహాదారులు ఇరగం రెడ్డి తిరుపాల్ రెడ్డి, గుడిపాడు ఎంపీటీసీ సభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి , తుమ్మల శివ శంకర్ రెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు క ృష?య్య, విశ్రాంత ఆర్ట్ మాస్టర్ వీరభద్రుడు,గాజుల ప్రసాద్, నల్లదిమ్ము రెడ్డి వెంకటేశ్వర రెడ్డి , గిరి ప్రణీత్ రెడ్డి, టీచర్ లక్ష్మయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు వహాబ్ , సూర్యనారాయణ రెడ్డి , ముత్యాలపాడు కొండయ్య,సమావేశమునకు అధ్యక్షత వహించిన డి.ఎస్ జయరామ్ తదితరులు పాల్గొన్నారు.


అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు



స్వామిత్వ సర్వే నిర్వహిస్తున్న డివిజనల్ పంచాయతీ అధికారి రమణ

# స్వామిత్వ సర్వే వేగవంతం చేయాలి

## డివిజనల్ పంచాయతీ అధికారి రమణ..

**హిరమండలం, డిసెంబర్ 23:**
స్వామిత్వ సర్వే వేగవంతం చేయాలని టెక్కలి డివిజనల్ పంచాయతీ అధికారి ఐ.వి.రమణ తెలిపారు. మంగళవారం హిరమండలం లో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నివాస భూములు సర్వే చేపట్టి స్పష్ట మైన రికార్డులు రూపొందించి, ఆస్తి వివాదాలు తగ్గించి గ్రామీణ ప్రజలకు ఆర్థిక స్థిరత్వం కల్పించడం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఇందుకు సంబంధించిన సర్వే రికార్డులు ఆయన పరిశీలించారు. ఇంటి పన్ను వసూలు వేగవంతం గా చేపట్టాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఈవో శివాజీ, జూనియర్ అసిస్టెంట్ కార్తీక్, సచివాలయం ఉద్యోగులు, పంచాయతీ సిబ్బందిని తదితరులు పాల్గొన్నారు.

# నడిరోడ్లులో ఆవులు.. రాకపోకలకు అంతరాయం

## భయాందోళనలో వాహనదారులు ,ప్రజలు

**అట్లూరు డిసెంబర్ 23:**
మండల కేంద్రం బద్వేల్- కడప ప్రధాన రహదారి సిద్ధవటం రోడ్డులోని ఫారెస్ట్ చెక్ పోస్ట్ నుండి అట్లూరు క్రాస్ రోడ్, రెడ్డిపల్లి ప్రధాన రహదారిపై ఆవులు గుంపులు గుంపులుగా వచ్చి నిలబడడంతో రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబందిత అధికారులు ఎవరూ పట్టించుకోక పోవడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. స్థానికులు ఆవులను మందలించినా మనుషులపైకి తిరుగుబాటు చేస్తున్నాయి. గతంలో ఆవుల యజమాలను ఎస్ఐ పోలీస్ స్టేషన్ కు పిలిపించి చెప్పినా వారిలో మార్పు రాలేదని స్థానికులు అంటున్నారు. ఆరోగ్యం బాగ లేక ఆత్యవసరంగా ఆసుపత్రికి వచ్చే వారు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా పంచాయితీ అది కారులు, పోలీసులు, అర్ అండ్ బి అదికారులు స్పందించి ఆవులు ప్రధాన రోడ్లపైకి రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని పాద చారులు, వాహనదారులు కోరుతున్నారు. మంగళవారం సాయంత్రం ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అందరూ చూస్తున్నారే గాని ఎవరు పట్టించుకోలేదు. అలాగే ముత్తుకూరు గ్రామంలో ఆవులు రోడ్లపై తిరుగుతూ ఎప్పుడు ఏ సమయంలో ఏం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. గతంలో ఆవులు తగువులాడుకుంటూ గుంపు మీద పడడంతో ఓ మనిషి ప్రాణం పోయింది. అయినా కానీ ఆ గ్రామంలో ఓ ప్రబుద్ధుడు కి సుమారు 76 ఆవులు ఉన్నాయి. గ్రామంలో ని ఇతరులకు కూడా రెండు మూడు ఇలా సుమారు 15 కుటుంబాలకు ఆవులు కలిగి ఉన్నాయి. గ్రామంలో నీ రైతులు ఆవులు మంద పొలాల్లోకి చేరి పంటల ను నాశనం చేయడంతో పంటలు సాగుకు కూడా నోచుకోవడం ఇప్పటికైనా సంబంధిత అధికారులు అట్లూరు పోలీసు వారు ఆవుల యజమానులపై తగు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.


రోడ్డుపై తిరుగుతున్న ఆవులు

# వస్తువుల కోనుగోళ్లలో జాగ్రత్తలు పాటించాలి

## వినియోగదారుల హక్కులపై అవగాహన ర్యాలీ ..
## జిల్లా వినియోగదారుల ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏవి సురేష్..

**హిరమండలం, డిసెంబర్ 23:**
వినియోగదారులు బాధ్యతగా వ్యవహరించి వస్తువులు కొనుగోలు చేసినప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా వినియోగదారుల ఆర్గనైజింగ్ సెక్రటరీ అందవరం.వెంకట్ సురేష్ తెలిపారు. వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం హిరమండలం లో వినియోగదారుల హక్కుల పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పెద్ద కోరాడ లోని రామేశ్వరి డిగ్రీ కళాశాల ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ వస్తువులను కొనుగోలు చేసినప్పుడు వస్తువులు నాణ్యత పరిమాణం, కాలపరిమితి తదితర అంశాలు పరిశీలించాలని సూచించారు. వస్తువులు కల్తీ జరిగింది లేనిది తెలివి గా తెలుసుకొని కొనుగోలు చేయాలన్నారు. తూకంలో అవకతవకలు పాల్పడితే వినియోగదారుల ఫోరమ్ కు పిర్యాదు చేయాలని కోరారు. ఈ కరస్పాండెంట్ రెడ్డి గోపాల్ రావు, ఏవో గొర్లె.సురేష్ , అధ్యాపకులు,కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు


రామేశ్వరి డిగ్రీ కళాశాల ఆవరణలో



# నేడు మడకశిరలో ఎమ్మెస్ రాజు అభినందన సభ

## బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్
## వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ దాదా పీర్..
## పంచాయితీ కోకన్వీనర్ మంజు తారక్..
## సీనియర్ నాయకుడు వీరప సముద్రం మంజునాథ్..

**అమరాపురం, డిసెంబర్ 23:**
మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు టీటీడీ బోర్డు సభ్యులు, యువనాయకులు, నిజాయితీ, నిబద్ధతతో తెలుగుదేశం పార్టీ శ్రేయస్సుకు కృషి చేస్తున్న "ఎమ్.ఎస్,రాజును జిల్లా హిందూపురం పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమించిన శుభ తరుణంలో, మడకశిర నియోజకవర్గానికి వస్తున్నారని,ఈ సందర్భంగా ఘన స్వాగతం పలకాలని మడకశిర బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దాదా పీర్, మడకశిర నియోజకవర్గం ఎన్టీ రామారావు ఫ్యాన్స్ వైస్ ప్రెసిడెంట్ కో కన్వీనర్ మంజు తారక్. అమరాపురం, తెలుగుదేశం సీనియర్ నాయకుడు వీరప సముద్రం మంజునాథ్ తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు మడకశిర పట్టణంలోని వాల్మీకి సర్కిల్ వద్ద స్వాగతం పలికి ర్యాలీగా బయలుదేరి పట్టణంలోని వాల్మీకి, అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పిస్తారన్నారు. అనంతరం మడకశిర నియోజకవర్గ ఆశాజ్యోతి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి స్వగృహానికి చేరుకుని ఆయన ఆశీస్సులు పొందుతారన్నారు. అక్కడినుండి ఇరువురు వైయస్సార్ సర్కిల్, రాజీవ్ గాంధీ సర్కిల్ మీదుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన "అభినందన సభ" లో పాల్గొంటారన్నారు. అమరాపురం మండలంలో ఉన్న కూటమి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మడకశిర నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు మారుతీ ప్రసాద్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దాదా పీర్ మడకశిర నియోజకవర్గంలో ఎన్టీ రామారావు ఫ్యాన్స్ వైస్ ప్రెసిడెంట్ కో కన్వీనర్ మంజు తారక్ కోరారు.







# ప్రేమ, శాంతి మార్గాన్ని చూపే మహాపండుగ క్రిస్మస్

## క్రీస్తు బోధనలు సమాజానికి శాశ్వత మార్గదర్శకాలు ..
## జనసేన మండల నాయకుడు శీలంశెట్టి లక్ష్మయ్య..


**బద్వేల్ డిసెంబర్ 23 :**
క్రైస్తవ లోకానికి అత్యంత పవిత్రమైన పండుగ అయిన క్రిస్మస్ పండుగ సందర్భంగా జనసేన పోరుమామిళ్ల మండల నాయకుడు శీలంశెట్టి లక్ష్మయ్య గారు భక్తులకు హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన క్రీస్తు ప్రభువు జీవితం, బోధనలు మానవాళికి ఇచ్చిన సందేశాన్ని వివరించారు. క్రీస్తు ప్రభువు జన్మ ప్రేమ, క్షమ, త్యాగానికి ప్రతీకగా నిలిచిందని ఆయన అన్నారు. పేదలు, అణగారిన వర్గాల పక్షాన నిలబడి సమానత్వాన్ని బోధించిన క్రీస్తు జీవితం నేటి సమాజానికి ఆదర్శమని తెలిపారు. క్రీస్తు బోధనలు మత పరిమితులకు అతీతంగా మానవ విలువలను పెంపొందించేవిగా ఉన్నాయని లక్ష్మయ్య పేర్కొన్నారు. ద్వేషం, హింసకు చోటులేని సమాజాన్ని నిర్మించాలన్న సందేశం క్రిస్మస్ ద్వారా మరింత స్పష్టంగా వెలువడుతుందని అన్నారు. ఈ పండుగ సందర్భంగా భక్తులు ప్రార్థనలతో పాటు సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం శుభపరిణామమని, అవసరమైన వారికి సహాయం చేయడమే క్రీస్తుకు నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో మెలిగి, శాంతియుత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కోరుతూ, క్రిస్మస్ పండుగ ప్రతి ఇంటికి ఆనందం, ఆశ, శాంతిని తీసుకురావాలని లక్ష్మయ్య ఆకాంక్షించారు.



# క్రైస్తవ సోదరులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు

## డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు

**బద్వేల్, డిసెంబర్ 23:**
క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా ఉమ్మడి కడప జిల్లా లోని అన్ని నియోజకవర్గ క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుప్రభువు చూపిన మార్గం శాంతి, సహనం,ప్రేమ మార్గాలలో ప్రతి ఒక్కరూ నడవాలని అన్నారు. భక్తిశ్రద్ధలతో క్రిస్టమస్ పర్వదినాన్ని జరుపుకోవాలని మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆకాంక్షించారు. ఈ క్రిస్మస్ పండగ మీ జీవితాల్లో కొత్త పుంతలు తొక్కాలని మంచూరు అన్నారు. ఏసుప్రభువు దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆకాంక్షించారు



# ఆన్‌లైన్‌లో పన్నులు చెల్లించండి

## ఈ. ఓ. ఆర్ డి. ప్రసాద్. ..

**అమరాపురం ,డిసెంబర్ 23:**
మండలంలో ప్రజలు ఇంటి పన్ను, కొళాయి పన్ను, దుకాణాల పన్నులను ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలని ఈ. ఓ ఆర్. డి. ప్రసాద్ పేర్కొన్నారు. అమరాపురం గ్రామ సచివాలయంలో ఈ. ఓ. ఆర్ డి. ప్రసాద్ మాట్లాడుతూ ఆన్లైన్లో పన్నులు చెల్లించేలా సచివాలయ సిబ్బందికి కార్యదర్శికి సూచించారు.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ ఆన్లైన్ ద్వారా పన్నులు చెల్లించాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించాలని దండోరా వేయించాలని, గ్రామాలలో వాల్పోస్టర్లను అతికించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి యోగానంద్ సిబ్బంది పాల్గొన్నారు.


సచివాలయంలో మాట్లాడుతున్న ఈ.ఓ ఆర్. డి. ప్రసాద్

# గ్రామాల్లో ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు

**రామకుప్పం, డిసెంబర్ 23:**
గ్రామాల్లో ఎల్ఈడి బల్బులు ఏర్పాటుతో చీకటిని పారదోలెందుకు ఆటోమేటిక్ లాంప్‌లు అమర్చుతున్నట్లు రాష్ట్ర గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ మునస్వామి పేర్కొన్నారు. మంగళవారం బల్ల సచివాలయంలో ఎల్ఈడి బల్బులను గ్రామాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నేత ృత్వంలో కుప్పం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోనూ ఎల్ఈడి బల్బులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వైసిపి ఐదేళ్ల పాలనలో వీధి దీపాలను సైతం ఏర్పాటు చేయకపోగా గ్రామాల్లో అభివ ృద్ధి ఆగిపోయి అటకెక్కిందన్నారు. చంద్రబాబు నాయుడు సీఎం కాగానే గ్రామాల్లో అభివ ృద్ధి పనులు పరుగులు పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం, మునిరత్నం, శ్రీనివాసులు, హనుమంతు, ఎర్రప్ప, శంకర్, తదితరులు పాల్గొన్నారు.


ఎల్ఈడి బల్బులను పంపిణీ చేస్తున్న గ్రంధాలయ డైరెక్టర్ మునస్వామి

# విద్యార్థులు మెరుగైన విజయాలు సాధించాలి

## ఘనంగా గ్రాడ్యుయేషన్ పట్టాభిషేక వేడుకలు ..
## కార్మెల్ సంస్థలు చైర్మన్ బిషప్ పనీ..

**హిరమండలం, డిసెంబర్ 23:**
మండలంలోని కల్లట కార్మెల్ ఇంగ్లీష్ పాఠశాల ఇంటర్ విద్యార్థుల పట్టాభిషేక (గ్రాడ్యుయేషన్) వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో పట్టభద్రులు ఐన 51 మంది విద్యార్థులకు సత్కరించారు. ఈ గర్వభరిత సందర్భంగా కార్మెల్ సంస్థలు చైర్మన్ బిషప్ పనీ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థానం లో నిలిచి ప్రకాశవంతమైన జీవితం గడపాలని ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యుల ఆనందోత్సవాల నడుమ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ జెఎస్పీ రెవ.ఫాదర్ అజిత్,ఎజిఎస్ఎం ప్రత్యుష్, జెఎస్వీ బి. బెథన్స్వామి , ఎం ఇవో కె. రాంబాబు, సిజెసి మందాకిని , సిఇఎస్ కె. పుష్ప నాదం, హిరమండలం కార్మెల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంజిత్ కుమార్ పైక్ తదితరులు పాల్గొన్నారు .



గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొన్న కల్లట కార్మెల్ ఇంగ్లీష్ పాఠశాల విద్యార్థులు



అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీనివాసులు రెడ్డి, ఎస్సై రాజేష్

## ట్రాఫిక్ నియంత్రణపై ఆటో డ్రైవర్లకుఅవగాహన

**సీఐ శ్రీనివాసులు రెడ్డి, ఎస్సై రాజేష్**

**సంగం, డిసెంబర్ 23.**

సంగం శివాలయం సెంటర్, బస్ స్టాండ్ సెంటర్‌లలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియంత్రణపై పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాసులు రెడ్డి, ఎస్సై రాజేష్ పాల్గొని ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతపై వివరించారు. ఈ సందరరేగా సీఐ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా ప్రతి ఆటో డ్రైవర్ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. వాహనాలను ఎక్కడికక్కడ నిలిపివేయకుండా, నిరీ?త స్థలాల్లోనే ఆపాలని చెప్పారు. ప్రతి ఆటో డ్రైవర్ తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ప్రయాణికులతో మర్యాదగా మాట్లాడటం, సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం ఆటో డ్రైవర్ల ప్రధాన కర్తవ్యమని తెలిపారు. ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా లేదా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బస్ స్టాండ్ సెంటర్‌లో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా పోలీసులు నిరంతరం పర్యవేక్షణ చేపడతారని, ప్రజల భద్రతే లక్ష్యంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తామని సీఐ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.



పాదయాత్ర చేపట్టిన దృశ్యం

## జగన్ మళ్లీ సీఎం కావాలి

**వైసీపీ నేతల భక్తి పూర్వక పాదయాత్ర ..**

**నెల్లూరు,డిసెంబర్ 23:**

జగన్ మళ్లీ సీఎం కావాలని గోవింద మాల దీక్షతిరుమల వరకు కోవూరు వైసీపీ నేతల భక్తిపూర్వక పాదయాత్రజగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, కోవూరు నుంచి ప్రసన్నకుమార్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలవాలని ఆకాంక్షిస్తూ కోవూరు వైసీపీ నేతలు గోవింద మాల దీక్ష చేపట్టారు. కొడవలూరు మండలం యల్లాయపాలెం నుంచి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు భక్తిశ్రద్ధలతో పాదయాత్ర నిర్వహించారు. తిరుమలలో స్వామివారి దర్శనానంతరం భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో 2029లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.అలాగే వైసీపీ రాష్ట్ర నేత వీరి చలపతిరావు రాజకీయంగా మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి వీరిచలపతిరావు పాల్గొని గోవింద మాల దీక్ష చేపట్టిన నాయకులకు సంఘీభావం తెలిపి పాదయాత్రను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో తాటిపర్తి భాస్కర్,వారి కుటుంబ సభ్యులు మరియు మిత్రబృందం పాల్గొన్నారు.

## మూడోసారి టీడీపీ జిల్లా అధ్యక్షునిగా బీద రవిచంద్ర నియామకం

***జిల్లా టీడీపీ నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు***
***టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ,***
***మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చెంచల బాబు యాదవ్.***

**ఉదయగిరి, డిసెంబర్ 23 :**



నెల్లూరు జిల్లా పార్లమెంట్ టిడిపి అధ్యక్షులుగా శాసనమండలి సభ్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిసి నాయకులు బీద రవిచంద్ర యాదవ్ ను నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులుగా ముచ్చటగా మూడోసారి నియమించినందుకు టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్పీ మాజీ చైర్మన్ పి. చెంచల బాబు యాదవ్ హర్షం వ్యక్తం చేశారు .బీద రవిచంద్ర టిడిపిలో అనేక సేవలు అందించి, మళ్లీ టిడిపి నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులుగా నియమించినందుకు టిడిపి జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు. గతంలో రెండు సార్లు చేసి మూడోసారిగా జిల్లా అధ్యక్షుడు మూడోసారి ముచ్చటగా అవి చేపట్టడం హర్షణీయమని తెలిపారు. గత శాసనసభ జరిగిన ఎన్నికల్లో కడప జిల్లాలో వంటి చేతితో సమర్థవంతంగా తెలుగుదేశం పార్టీని గెలిపించిన సత్తా ఉన్న నాయకుడు బీద రవిచంద్ర ను గుర్తించి పార్టీ జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఆయన నాయకత్వంలో జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## ప్రజల ఆరోగ్య భద్రతకు పెద్దపీట

**ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ..**

**పుట్టపరి, డిసెంబర్ 23:**

పుట్టపర్తి నియోజవర్గం లో ప్రజలకు మరింత దగ్గరగా వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్య సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసిందని నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నియోజకవర్గానికి సుమారు 6 కోట్ల 31 లక్షలతో 25 గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు , రెండు బ్లాక్ ప్రజా ఆరోగ్య యూనిట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గానికి 25 గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, రెండు బ్లాక్ ప్రజా ఆరోగ్య యూనిట్లు మంజూరైనట్లు స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మంగళవారం పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాకు ఈ సందర్భంగా వివరాలను వెల్లడించారు. పుట్టపర్తి నియోజకవర్గం లో ఆరోగ్య సేవలను మరింత విస్తరించేందుకు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు చేరువ చేసేందుకు పలు ఆసుపత్రుల భవన నిర్మాణానికి తాను అడిగిన మరుక్షణమే కూటమి ప్రభుత్వంలో ఈ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.

# ముత్తుకూరు, కృష్ణపట్నం అభివృద్ధికి అదాని కృషి

**ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ..**

**నెల్లూరు, డిసెంబర్ 23:**

ముత్తుకూరు, క ృష?పట్నం గ్రామాలను అభివృద్ధి చేయడంలో అదానిక ృష?పట్నం పోర్టు తన వంతు క ృషి చేస్తుందని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద పి పి పి విధానంలో అదా నీ క ృష?పట్నం పోర్టు ఆధ్వర్యంలో క ృష?పట్నం, ముత్తుకూరు పంచాయతీలకు చెత్తను తరలించేందుకు రెండు వాహనాలను, అలాగే రెండు గ్రామాల గిరిజన విద్యార్థులు స్కూలుకు వెళ్లేందుకు అవసరమైనటువంటి రెండు టాటా మ్యాజిక్కులను పోర్టు సీఈవో జగదీష్ పటేల్ , సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూఅదానీ క ృష?పట్నం పోర్టు సీఈఓ జగదీష్ పటేల్ టీమ్ ఈ ప్రాంత అభివ ృద్ధి, ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పన విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపడం అభినందనీయం అని తెలిపారు.యువతలో వివిధ వ ృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు,1200 మందికి శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు చేశారన్నారు. 2019కి ముందు టీడీపీ ప్రభుత్వంలో 42 స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ద్వారా 2.30 లక్షల మందికి శిక్షణ ఇచ్చారన్నారు.సర్వేపల్లి నియోజకవర్గంలోని వెంకటాచలం వద్ద 2 ఎకరాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నాం అని తెలిపారు.
ఇప్పటికే క ృష?పట్నం గ్రామంలోని తుఫాన్ షెల్టర్ లో మహిళల కోసం కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభించారు..కంప్యూటర్ ట్రైనింగ్ ఏర్పాటు చేయనున్నారు. చలివేంద్ర నుంచి గిరిజన పిల్లలు 2.5 కిలోమీటర్లు నడిచి ముత్తుకూరు స్కూలుకు వస్తున్నారని,వీరితో పాటు క ృష?పట్నం చిన్నారులు బడికి వెళ్లేందుకు ఈ వాహనాలు అందుబాటులోకి వచ్చాయన్నారు.ముత్తుకూరులో సైడ్ డ్రైన్ల నిర్మాణానికి రూ.2.65 కోట్లు



వాహనాలను ప్రారంభిస్తున్న శాసనసభ్యులు సోమిరెడ్డి

మొదటి దశలో ఆర్‌అండ్‌ఆర్ కాలనీల్లో పనులు ప్రారంభిస్తారు అన్నారు.2 కోట్లతో శ్మశానంలో అవసరమైన వసతులు కల్పించనున్నారు అన్నారు.
రూ.1.19 కోట్లతో 345 సోలార్ లైట్లు,మినీ స్టేడియం నిర్మాణానికి మొదటి విడతగా రూ.24 లక్షలు,డంపింగ్ యార్డుకు రూ.30 లక్షలు ఖర్చు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలోసీఎస్ఆర్ హెడ్ రాజేష్ రంజన్, కార్పొరేట్ ఎఫైర్స్ రామ్, వేణుగోపాల్,మురళి, సాంబశివరావు , టిడిపి మండల అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, స్వఛ్ఆంధ్ర కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ కల్పనా రెడ్డి, నాయకులు బోలిగర్ల శ్రీనివాసులు, మునుకూరు రవికుమార్ రెడ్డి, ఈదురు రాంప్రదీప్ రెడ్డి,అక్కయ్య ఏడుకొండలు, శంకర్ ,పల్లికొండ శీనయ్య, వల్లూరు మోహన్ రావు, పత్రిరత్నయ్య, ఆలూరు విషు?వర్ధన్ రావు, సతీష్ నాయుడు, పార్లపల్లి శ్రీనివాసులు రెడ్డి, దండు శ్రీనివాసులు, కరిముల్లా, పాపా రెడ్డి శ్రీధర్ రెడ్డి, నాగార్జున, శోభన్, రమేష్, జనార్ధన్, కావలి విజయ్ కుమార్, కాంతారావు, ముత్యం గౌడ్, రవీందర్ రెడ్డి, జనసేన సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అత్తల వాగు చెరువుపై ఎమ్మెల్యే కాకర్ల సమీక్ష

**ఉదయగిరి(వింజమూరు), డిసెంబర్ 23 :**

వరికుంటపాడు మండలంలోని తూర్పు రొంపి దొడ్ల గ్రామంలో ఉన్న అత్తల వాగు చెరువు ఎన్నో ఏళ్ల నాటికల కలగానే మిగిలిన నేపథ్యంలో ప్రస్తుతం స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కూండ్ల నరసింహారావు, యువ నేత మారినేని రామక ృష? కలిసి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ద ృష్టికి గత వారంలో తీసుకొని వెళ్ళగా దానిపై శాసనసభ్యులు కాకర్ల సురేష్ మంగళవారం నాడు అధికారులతో ప్రత్యక్షంగా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో అత్తల వాగు యొక్క సామర్థ్యం గత అధికారులు గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాలలో ప్రతిపాదనలను ఇరిగేషన్ అధికారి డిఈ రమణారావు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు వివరించారు. అలాగే అత్తల వాగు నిర్మాణం ఏర్పాటు చేయడం ద్వారా ప్రత్యక్షంగా 200 ఎకరాలు పారుదలకు ఉపయోగపడుతుందని పరోక్షంగా మరో 800 ఎకరాలు ఉపయోగపడుతుందని తెలిపారు. అంతేకాకుండా స్థానిక నాయకులు నరసింహారావు,యువనేత రామక ృష? మాట్లాడుతూ అత్తల వాగు చెరువు ఏర్పాటు చేయటం ద్వారా వ్యవసాయపరంగాను, అలాగే ప్రస్తుతం గ్రామంలో ప్రభుత్వ భూమి ఉన్న నేపథ్యంలో పరిశ్రమలు ఏర్పాటు చేసినట్లయితే అవసరమైనటువంటి నీరు అత్తల వాగు చెరువు ద్వారా పరిశ్రమలకు కూడా నీటిని సమకూర్చుకోవచ్చని తద్వారా గ్రామంలో పరిశ్రమలు ఏర్పాటుకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు.అలాగే పాడి రైతులకు,జీవాల పెంపకదారులకు ,తాగు, సాగు నీటికి పరిసర గ్రామాలకు తాగునీటికి ఉపయోగపడుతుందని ఈ



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

సందరరేగా తెలియజేశారు. అలాగే మండల నాయకులు గొడుగులూరి మాలకొండ రాయుడు,సంధి రెడ్డి నాగేశ్వరరావు ఇరువురు అత్తల వాగు చెరువు యొక్క ప్రాధాన్యతను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు ఇరిగేషన్ అధికారులకు వివరించారు. అనంతరం ఈ విషయంపై స్థానిక శాసనసభ్యులు అధికారులను అత్తల వాగు చెరువు ఏర్పాటుకు అవసరమైనటువంటి కార్యాచరణ ప్రారంభించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.అలాగే గ్రామాల అభివ ృద్ధికి ప్రజల జీవన ప్రమాణాలు అభివ ృద్ధికి ఉపయోగపడే ఇటువంటి చెరువులను కార్యాచరణ చేయవలసిన అవసరం ఉందని అందుకు తన వంతు క ృషి కచ్చితంగా అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ రమేష్ పాల్గొన్నారు.

# యాగర్ల సెంటర్లో వరుస ప్రమాదాలు

**స్థానికులు ప్రయాణికుల బెంబేలు ..**
**నివారణ చర్యలు శూన్యం..**

**నెల్లూరు,డిసెంబర్ 23:**

నెల్లూరుకు కూత వేటు దూరంలో ఉన్న అంటే సుమారు 7 కిలోమీటర్ల దూరంలో యాగర్ల సెంటర్ ఉంది. ఈ సెంటర్ మూడు ప్రాంతాలకు వెళ్లి కూడలి. ఈ ప్రాంతం వైపు తరచు ద్విచక్ర, ఆటోలు కార్లు లారీలు బుల్డోజర్లు ప్రోక్లైన్లు అధిక లోడుతో కలిగిన పలు వాహనాలు తరచూ వెళుంటాయి. అయితే ఈ ప్రాంతంలో కాలువపై ఉన్న రోడ్డు కునులను తలపిస్తూ ఉంటుంది. పగలు రాత్రి సమయాలలో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు బారిన పడిన సందరాలేు అనేకమని తెలుస్తోంది. మంగళవారం మైపాడు నుండి నెల్లూరుకు కారు వెళ్తుండగా మార్గమధ్యంలోని యాగర్ల సెంటర్లో అదుపుతప్పి కాలువలు పడి బోల్తా కొట్టిన సంఘటన స్థానికంగా కలిసి వేసింది. కారులో ఏడు మంది ప్రయాణిస్తున్నట్లు తెలిసింది. వారిలో ఒకరికి గాయాలైనట్లు కూడా సమాచారం. గతంలో కూడా అనేక ప్రమాదాలు జరిగిన సంఘటనలు



యాగర్ల సెంటర్లో ప్రమాదాలకు గురైన వాహనాలు

కూడా ఇందులో ప్రస్తావించుకోవచ్చు. ఏది ఏమైనా యాగాల సెంటర్లో ప్రమాదాలు జరుగుతున్న కారణంగా ప్రమాదాలను నివారించే విధంగా యాగర్ల సెంటర్లో చర్యలు చేపట్టి నివారించాలని ప్రజలు అధికారులను ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.



యాగర్ల సెంటర్లో ప్రమాదాలకు గురైన వాహనాలు

## 118 సారి రక్తదానం చేసిన అజయ్ బాబు

**నెల్లూరు,డిసెంబర్ 23:**

నెల్లూరు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖలో మంగళవారం రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ మాజీ కన్వీనర్ సి. హెచ్ అజయ్ బాబు ఆధ్యాత్మిక సద్గురువు నిమాయి శ్యామానంద బాబా శిష్యుడు శ్రీవారాహి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, పవన్ కుమార్ తనయుడు చిరంజీవి సురక్షిత్ జన్మదినం సందర్భంగా రక్త నిదిలో 118వ సారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా అజయ్ బాబు మాట్లాడుతూ పిల్లల్లో రక్త హీనత గురించి తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని,రక్తదాన చైతన్య ఉద్యమం ప్రజా ప్రాణ రక్షణ సంక్షేమ ధ్యేయంగా ఉండాలని, ఇందుకోసం యువత ముందుకు రావాలని, రక్త నిలవలు పెంచడం కోసం మరియు అత్యవసర సమయంలో నిరుపేదలకు రక్తం దానం చేసే కొరకు రక్తం అవసరమని యువత రక్త దానం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మెడికల్ షాప్ మాజీ కన్వీనర్ యు. మురళి క ృష?, రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ మోటివేటర్ అరిగలా సాయిరాం, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి చేజర్లకు శుభాకాంక్షలు

**ఎస్సీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు కాకి ప్రసాదరావు ..**

**ఉదయగిరి, డిసెంబర్ 23:**

ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,నెల్లూరు పార్లమెంటు ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి ప్రసాదరావు నెల్లూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా ఎస్సీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు కాకి ప్రసాదరావు మాట్లాడుతూ పార్టీ ఆదేశాలే శిరోధార్యంగా పాటిస్తూ నిత్యం నాయకులకు కార్యకర్తలకు అండగా నిలిచినటువంటి వ్యక్తి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి అని తెలిపారు. ఆయన చేసినటువంటి క ృషిని అధిష్టానం గుర్తించి మరోసారి అవకాశం కల్పించినటువంటి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ,రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.







మాట్లాడుతున్న తహసీల్దార్ సోమ్లు నాయక్

## వంగల్లులో గ్రామ సభ

**తహసీల్దార్ సోమ్లు నాయక్ ..**

**సంగం, డిసెంబర్ 23.**

సంగం మండలం లో వంగల్లు సచివాలయంలో వన్ మంత్ వన్ విలేజ్ - ఫోర్ విజిట్స్ కార్యక్రమం లో భాగంగా గ్రామ సభను తహసీల్దార్ సోమ్లా నాయక్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను నేరుగా తెలుసుకొని, వారి నుండి వినతులను స్వీకరించారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హామీ ఇచ్చారు. గ్రామాభివ ృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలయ్యేలా అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విద్యుత్ ఏ.ఈ మన్మధరావు

## గ్రామాల్లో విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కరిస్తాం

**విద్యుత్ ఏ.ఈ మన్మధరావు**

**సంగం, డిసెంబర్ 23.**

సంగం మండలం వెంగారెడ్డిపాలెం గ్రామంలో విద్యుత్ వినియోగదారుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు కరెంటోల్ల జనబాట కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈ మన్మధరావు సిబ్బందితో కలిసి గ్రామంలో పర్యటిస్తూ విద్యుత్ సరఫరా, మీటర్ రీడింగ్, బిల్లింగ్ తదితర అంశాలపై వినియోగదారులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సంబంధిత సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు సూచనలు ఇచ్చిన ఏఈ మన్మధరావు, వినియోగదారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వెంటనే విద్యుత్ శాఖకు తెలియజేయాలని కోరారు. ఈ జనబాట కార్యక్రమంతో గ్రామస్థులు సంత ృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



బీద రవిచంద్రకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

## టిడిపి జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్రకు శుభాకాంక్షలు

**ఎమ్మెల్యే కాకర్ల సురేష్..**

**ఉదయగిరి, డిసెంబర్ 23 :**

ఎమ్మెల్సీ, టిడిపి జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్రకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం నాడు నెల్లూరులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా రవిచంద్ర ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా అధ్యక్ష పదవి రావడం పట్ల ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హర్షం వ్యక్తం చేశారు.

## వీరి చలపతిరావుకు సన్మానం

**పత్రి పెంచల లక్ష్మీ తేజ ..**

నెల్లూరు,డిసెంబర్ 23:

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశానుసారం మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పిఏసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి సహకారంతో వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా వీరి చలపతిరావుని నార్త్ రాజుపాలెం గెస్ట్ హౌస్ నందు పార్టీ కార్యలయం లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్సీపీ బుచ్చిరెడ్డిపాలెం టౌన్ సంయుక్త కార్యదర్శి పత్రి పెంచల లక్ష్మి తేజ పాల్గొన్నారు.



వీరి చలపతిరావుకు శుభాకాంక్షలు తెలిపిన దృశ్యం



శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పల్లకి సేవ నిర్వహించిన దృశ్యం

# వైభవంగా పల్లకి సేవ

**ఆత్మకూరు, డిసెంబర్ 23:**

మండల పరిధిలోని పంపనూరులో మంగళవారం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి విగ్రహాలకు పాలాభిషేకం, పంచామృత అభిషేకం, అలంకరణ, ఆకుపూజ అర్చన నిర్వహించి మహానైవేద్యం సమర్పించి మహామంగళహారతులిచ్చారు. పల్లకి సేవ పల్లకి సేవ తదుపరి మధ్యాహ్నం 3 గంటలకు రాహు కాలం పూజలో భాగంగా కుజదోష, కాలసర్పదోష, సర్పదోష నివారణ కొరకు "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హెూమము" నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారి అభిషేకం, హెూమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ జీ. వేణుగోపాల్ రెడ్డి, ఈవో బి. బాబు పాలక మండలి సభ్యులు హాజరయ్యారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ బుధవారం ఆలయ హుండీ లెక్కింపు నిర్వహిస్తున్నామని ఇందులో పాల్గొను సేవకులు సాంప్రదాయ వస్త్రధారణ ధరించి రావలెనని కోరారు.

# క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన చర్చిలు

**గుత్తి, డిసెంబర్ 23:**

ఈనెల 25న జరగనున్న క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని మండల పరిధిలోని గుత్తి ,గుత్తి ఆర్ఎస్, చట్నీపల్లితో పాటు వివిధ గ్రామాల్లో గల చర్చిలను ఆయా చర్చిల యాజమాన్యాలు విద్యుత్ దీప అలంకరణతో ప్రత్యేకంగా అలంకరించారు. క్రిస్మస్ వేడుకలను పురస్కరుచుకుని గుర్తి అరెస్టులను మెయిన్ రోడ్ల గల చర్చి తో పాటు కర్నూలు రోడ్ల గల మరో చర్చి గుత్తి రోడ్ల గల షోర్ బాబు చర్చి పచ్చనిబల్ రోడ్ లో గల మరో పెద్ద చర్చి గుత్తి పట్టణంలోని కోటవీధులకు వెళ్లే దారిలో గల చేర్చి చట్నీ పల్లెలోనే చర్చిలను విద్యుత్ దీపాలంకరణతో అలంకరించారు. రెండు రోజుల క్రితం నుండి ప్రత్యేకంగా అలంకరించి పడింది చర్చలు వచ్చే ఏడాది జనవరి రెండవ తేదీ వరకు ఇలాగే చర్చిలలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడానికి ఆయా చర్చిల పాలకవర్గ సభ్యులు ఏర్పాటు చేసుకుంటున్నారు.



క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన క్యాథలిక్ చర్చి

# రాయలసీమ రైతాంగాన్ని కాపాడాలి

## మారాల్సింది మనం.. మన రాయలసీమ ప్రజలు.. రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి..

**తాడిపత్రి, డిసెంబర్ 23:**

రాయలసీమ ప్రాంతంలో తుంగభద్ర క ృషా? నదులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ ప్రాజెక్టులను, ఎత్తిపోతల పథకాలను వెంటనే నిర్మించి, రాయలసీమ పశ్చిమ ప్రాంతంలో ఉన్న నదులను అనుసంధానం చేసి రాయలసీమ ప్రాంతంలో ఉన్న రైతాంగాన్ని కాపాడాలని, రాజకీయ పార్టీల మన పాలకుల మాయ మాటలకు అమాయకంగా నమ్మి మగ్గిపోయే మన రాయలసీమ ప్రజలలో చైతన్యం వచ్చి ఈ పాలకులను ప్రశ్నించనంత వరకు మన రాయలసీమ ప్రాంతం అనాధగానే మిగిలి పోతుందని, అందుకే మారాల్సింది మనం, మన రాయలసీమ ప్రజలని రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి రాయలసీమ ప్రాంత ప్రజలకు సవినయంగా తెలియజేశారు. తన కార్యాలయంలో మంగళవారం తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ఆధిపత్య రాజకీయలకు రాయలసీమ ప్రాంతాన్ని బంతిలా వాడుకొనే ప్రధాన రాజకీయ పార్టీల నిజస్వరూపాన్ని పసిగట్టని కేంద్ర ప్రభుత్వం విభజన తర్వాత కూడా మరోసారి నిరరేధ అభివ ృద్ధి కేంద్రీకరణ కేవలం మధ్య కోస్తాలోనే చేస్తూ ఉంటే, వారి అడుగులకు మడుగులు ఒత్తుతూ రెండు ప్రధాన రాజకీయ పార్టీలతో కేంద్రం కూడా తన రాజకీయ అవసరాలను తీర్చుకుంటుదన్నారు. ఎన్నో త్యాగాలు చేసిన రాయలసీమ ప్రాంతాన్ని అన్ని రంగాలలో సర్వ నాశనము చేస్తూ, తరతరాలుగా అనాధను చేస్తోందన్నారు. మన రాయలసీమ ప్రాంతంలో ఉన్న తుంగభద్ర, కృష్ణానదులపై ప్రాజెక్టులను నిర్మించకుండా అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షాలపై, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికార పార్టీలపై అనవసర నిందారోపణలు చేస్తూ తరతరాలుగా ఇలాగే తుంగభద్ర, కృష్ణానదుల వేల టీ.ఎమ్.సిల వరద నీటిని రాయలసీమ ప్రాంత రైతలకు దక్కకుండా కుట్రపూరితంగా ప్రాజెక్టుల నిర్మాణం విషయములో నిర్లక్ష్యము చేస్తూ అన్యాయము చేస్తూనే ఉన్నారన్నారు. ప్రతి గుడ్ ఇయర్ లో వ ృధాగా సముద్రంపాలు అవుతున్న వరద నీటిని తుంగభద్ర, శ్రీశైలం డ్యామ్‌లలో నిల్వ చేసే సామర్థ్యం ఉన్నా కూడా పూడిక తీయకపోవడం వలన మన రాయలసీమ ప్రాంతానికి తీవ్రమైన అన్యాయం జరుగుతోందనే విషయాన్ని కూడా నిమ్మకు నీరు ఎత్తని విధంగా పాలకులు దుర్మార్గంగా వ్యవహరిస్తూ ఉన్నారన్నారు. కనీసం కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలు తుంగభద్ర క ృషా? నదులపై 2014 నుండి నిర్మిస్తూనే ఉన్న అక్రమ ప్రాజెక్టుల గురించి పట్టించు కోలేదన్నారు. తరతరాలుగా డిమాండ్ చేస్తున్న తుంగభద్ర సమాంతర కాలువ, ఆలమట్టి నుండి బుక్కపట్నం వరద కాలువ, గుండ్రేవుల వేదవతి ప్రాజెక్టులను, రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని కేంద్ర సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు.



తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి

తుంగభద్ర, కృష్ణా నదులపై 60సంవత్సరాల నుండి మన పాలకులు ప్రాజెక్టులను ఇంతవరకు కూడా రాయలసీమ ప్రాంతంలో నిర్మించడంలో పూర్తి నిర్లక్ష్యము వహించారన్నారు. ఇది రాయలసీమ ప్రాంతంలోని రైతులకు శాపంగా మారిందని, కేంద్రం కూడా ప్రత్యేక దృష్టితో ఆలోచించాలన్నారు. రాయలసీమ ప్రాంతంలో ఉన్న తుంగభద్ర, కృష్ణానదులపై ప్రాజెక్టులను నిర్మిస్తే కర్నాటక రాష్ట్రం నుండి గుడ్ ఇయర్ లో వచ్చే భారి వరద నీటిని పైభాగంలోనే రాయలసీమ తెలంగాణ ప్రాంతాలకు ప్రాజెక్టులను నిర్మించి ఈ డబుల్ ఇంజన్ సర్కార్ చేయవచ్చునన్నారు. అలా చేస్తే పులిచింతల ప్రాజెక్టు కింద భాగంలో కృష్ణానదికి పూర్తిగా వరదను నిలుపుదల చేయవచ్చుననే కనీస పరిజ్ఞానం కూడా లేకుండా కాంట్రాక్టుల కక ృత్తి కోసం గతంలో రాజధానికి సేకరించిన 50వేల ఎకరాల భూమిని కాదని మరోసారి 44వేల ఎకరాలు సేకరిస్తూ, వరదలను బూచిగా చూపించి, రాజధాని నిర్మాణం చేపట్టి రైతులకు న్యాయం చేయకుండ కాలయాపన చేస్తూ, కోట్ల రూపాయలు అప్పులు తెస్తూ ఎటువంటి ప్రణాళికలు లేకుండ ఇలా రిజర్వాయర్లు, ఎత్తిపోతల పథకాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ ఉన్నారని ఆరోపించారు.



పెద్దపేటలో జన బాట కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది

# విద్యుత్ సిబ్బంది జనబాట

**యాడికి. డిసెంబర్ 23 :**

యాడికి మండల పరిధిలోని పెద్దపేట గ్రామం నందు మంగళవారం విద్యుత్తు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఏఈ విజయుడు ఆధ్వర్యంలో కరెంటు వల్ల జనబాట కార్యక్రమం లాంచనంగా ప్రారంభించారు. ఈ గ్రామములో ఉన్న వివిధ విద్యుత్ సమస్యలను సిబ్బంది గుర్తించినట్లు ఆయన తెలిపారు. అందులో ముఖ్యంగా 15 పోలు డామేజ్, ఆరు షాట్ పోల్స్, ఆరు లూసు స్పాన్ లు. 8 పోల్ లీనింగ్ ఉన్నట్లు సిబ్బంది గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి అవసరమయ్యే చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావలసిందిగా విజయుడు తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ శివలింగయ్య వెంకటనారాయణ అన్సర్ భాష నాగార్జున మహమ్మద్ భాష సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీల్లో నిధులు ఖాళీ చేయొద్దు

**యాడికి. డిసెంబర్ 23 :**

ఎమ్మెల్యే పరిటాల సునీత పంచాయతీల్లో 15వ ఆర్థిక సంఘం నిధులు ఇష్టానుసారం ఖర్చుపెట్టి.. ఖజానా ఖాళీ చేసే ప్రయత్నాలు చేయవద్దని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో రాప్తాడు, ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాల ఎంపీడీవోలు పంచాయతీ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల గురించి సమీక్ష చేశారు. నిధులు ఎంత మేర వచ్చాయి... ఇప్పటివరకు ఎంతవరకు ఖర్చు చేశారన్న విషయాల గురించి ఆరా తీశారు. అలాగే ఏ ఏ పనులకు ఎంత నిధులు వినియోగిస్తున్నారన్నది ఎమ్మెల్యే సునీత తెలుసుకున్నారు. ప్రస్తుతం గ్రామాలకు 15వ ఆర్థిక సంఘం నిధులు వచ్చిన నేపథ్యంలో కొందరు సర్పంచులు ఇష్టానుసారంగా నిధులు వినియోగం చేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. ఇలాంటి వాటిని ఎంపీడీవోలు అడ్డుకోవాలని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులు మాత్రమే చేయాలని.. ముఖ్యంగా శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి రూపాయికి ఆధారాలు ఉండాలని ఆమె ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, తక్షణమే చేపట్టాల్సిన పనులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పుడు నిధుల దుర్వినియోగానికి పాల్పడితే భవిష్యత్తులో ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు.

# ఎస్సీ భూముల సమస్యపై ఆర్డీఓ విచారణ

## ఆర్డీఓ శ్రీనివాసులు..

**యాడికి. డిసెంబర్ 23 :**

యాడికి మండల పరిధిలోని సి. లక్ష్మీ పల్లి.వేములపాడు గ్రామాలలోని ఎస్సీ భూముల సంబంధించి వారి సమస్యలపై పొలాలను ఆర్డీఓ శ్రీనివాసులు పరిశీలించారు. మంగళవారం వేములపాడు గ్రామం లోని ఎస్సీ సంబంధించిన బాధ్యతలు ఉల్లికంటి కుళ్లాయప్ప వేములపాడు గ్రామం బంజారా లోని సర్వే నంబర్ 140 లోని 6.90 ఎకరాల విస్తీర్ణం గల భూమి పూర్వికుడు అయినా ఉల్లి ఇంటి కుళ్లాయప్పకు భూ పంపిణీ కింద ఇచ్చారని1972 నుండి మేము అనుభవంలో ఉన్నామని అయితే ఆన్ లైన్ లో నమోదు కాకపోవడంతో ఆ భూమిని వేరే వారికి ఎక్కిస్తున్నారన్న సమాచారంతో ఈనెల 18వ తేదీ తాసిల్దార్ కార్యాలయం ముందు కుల్లాయప్ప కుటుంబ సభ్యులు ధర్నాకు కూర్చోవడంతో ఆ సమాచారం తెలుసుకున్న గుంతకల్ ఆర్డీవో శ్రీనివాసులు మంగళవారం వేములపాడు గ్రామంలోని పొలాలను పరిశీలించి విచారణ చేశారు సావిత్రి సంవత్సరం నుండి భూమిలో వ్యవసాయం చేస్తున్నవని తెలపగా మరో వర్గం పూర్వం నుండి మేమే వ్యవసాయం చేస్తున్నావని తెలిపారు ఆర్డీవో శ్రీనివాసులు ఇరువర్గాల వాదనను విన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. అనంతరం లక్ష్యం పల్లి గ్రామం తరలివెళ్లి అక్కడి స్మశాన వాటికను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రతాపరెడ్డి రెవెన్యూ అధికారులు కిష్టప్ప. వీఆర్వోలు గ్రామస్తులు పాల్గొన్నారు.



వేములపాడు భూ సమస్యపై రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీవో శ్రీనివాసులు



వేములపాడు గ్రామంలో ఇరు వర్గాల సమస్య అడిగి తెలుసుకుంటున్న ఆర్డిఓ శ్రీనివాసులు



రైతుల వేషధారణలో అలరించిన చిన్నారులు

# జాబ్ మేళాకు భారీగా తరలివచ్చిన నిరుద్యోగులు

**కొత్త చెరువు, డిసెంబర్ 23:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కొత్త చెరువు మండల కేంద్రంలోనీ శివ సాయి డిగ్రీ కళాశాల లో మంగళవారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్,ఎస్పీ సతీష్ బాబు, సీడ్ యాప్ జేడీఎం సూర్యనారాయణ , స్కిల్ డెవలప్మెంట్ జిల్లా అధికారి హరికృష్ణ ,కాళహస్తి ఆలయ డైరెక్టర్లు లక్ష్మీనారాయణ ,వడ్డెర్ల కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు, మండల టిడిపి కన్వీనర్ రామకృష్ణ ,కలశాల అకడమిక్ ఏఓ కావ్య,బిజెపి ధర్మ తేజ హాజరయ్యారు.

# గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం

## డాక్టర్ శ్వేత..

**గుత్తి, డిసెంబర్ 23:**

పట్టణ శివారులోని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం క్యాన్సర్‌పై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమాజంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల వుమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో క్యాన్సర్ కారణాలు, నివారణ మార్గాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెంగళూరుకు చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ స్వేత మాట్లాడుతూ క్యాన్సర్‌కు దారితీసే ప్రధాన కారణాలు, ముఖ్యంగా తప్పుడు జీవనశైలి, అనారోగ్యకర ఆహార అలవాట్లు, శారీరక వ్యాయామ లోపం వంటి అంశాలను వివరించారు. క్యాన్సర్‌ను ముందుగానే నివారించుకోవచ్చని, అందుకు ఆకుకూరలు, తాజా కూరగాయలు, పండ్లు, సంపూర్ణ ధాన్యాలు వంటి సహజ ఆహారాలను తీసుకోవాలని సూచించారు. అలాగే జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్, అధిక నూనె, చక్కెరతో కూడిన ఆహారాలను వీలైనంతవరకు దూరంగా ఉంచాలని చెప్పారు.

ఈ సందర్భంగా డాక్టర్ స్వేత విద్యార్థినులతో నేరుగా మమేకమై వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ముఖ్యంగా బాలిక విద్యార్థినులతో జరిగిన పరస్పర చర్చ వారికి ఆరోగ్యంపై అవగాహనతో పాటు ఆత్మవిశ్వాసాన్ని కలిగించింది. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుంటే క్యాన్సర్‌ను దూరంగా ఉంచవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆరోగ్య చైతన్యం రేకెత్తించడమే కాకుండా, ఆరోగ్యకర జీవన విధానాన్ని అలవరచుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేసిందని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ నమ్రత, ఏఓ ఇంతియాజ్ బాషా, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ హెడ్ సుమన్ గోపినాథ్ మరియు అధ్యాపకులు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.




కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ శ్వేత

# దేశానికి వెన్నెముక రైతన్న

## సన్ రైజర్స్ పాఠశాలలో ఘనంగా జాతీయ రైతు దినోత్సవం.. ఆకట్టుకున్న చిన్నారుల రైతుల వేషధారణ.. అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు.. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సిరిపురం నాగరాజు, కరస్పాండెంట్ మారెన్న..

**బెళుగుప్ప, డిసెంబర్ 23:**

ప్రపంచానికి ఆహారాన్ని అందిస్తున్న రైతులు సమాజానికి వెన్నెముక అని, అందుకే రైతే రాజు అన్నారని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంత ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు, పాఠశాల కరస్పాండెంట్ మారెన్న పేర్కొన్నారు. మంగళవారం బెళుగుప్ప లోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ మారెన్న అధ్యక్షతన ఘనంగా జాతీయ రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంతి ఉపాధ్యాయులు నాగరాజు, కరెస్పాండంట్ మారెన్న లు మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో అవిశ్రాంతంగా శ్రమిస్తూ పంటలు పండిస్తూ పశువుల పెంపకంలో నిత్యం కష్టపడుతూనే ఉంటారన్నారు. అనూహ్య వాతావరణం చీడపీడలు మార్కెట్ ఒడుదుడుకులు వంటి సవాళ్లను రైతులు ఎదుర్కొంటారన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలు, జీవనోపాధిని నిలబెట్టడంలో రైతులు కీలకపాత్ర పోషిస్తారన్నారు. వ్యవసాయం కేవలం వ ృత్తి మాత్రమే కాదని తరతరాలుగా వస్తున్న జీవన విధానమని తెలిపారు. ప్రపంచానికి ఆహారం అందించడంలో రైతుల ముఖ్యమైన పాత్ర కోసం సమాజం వారికి క ృతజ్ఞతతో రుణపడి ఉంటుందన్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చి,రైతుల శ్రేయస్సు కోసం క ృషిచేసిన మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జన్మదినమైన డిసెంబర్ 23 ను ప్రతి ఏటా జాతీయ రైతు దినోత్సవం, కిసాన్ దివాస్ గా జరుపుకుంటారన్నారు. అనంతరం విద్యార్థులు రైతు దినోత్సవం గురించి మాట్లాడారు. రైతులు వారి జీవన విధానం, మహిళా రైతుల వేషధారణలతో చిన్నారులు అలరించారు. అలాగే వ్యవసాయం, రైతు కష్టాల గురించి చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు, పాఠశాల కరస్పాండెంట్ మారెన్న, పాఠశాల డైరెక్టర్లు నాగభూషణ,తిప్పేస్వామి, ఉపాధ్యాయ బ ృందం సంధ్య భారతి, శైలజ, మమత, నాగవేణి, రషీద, నవీన, మాలశ్రీ, అంజలి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు



జాతీయ రైతు దినోత్సవ సమావేశంలో మాట్లాడుతున్న ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సిరిపురం నాగరాజు



వ్యవసాయం,రైతులకు సంబంధించిన పాటలకు చిన్నారులు చేస్తున్న నృత్య ప్రదర్శనలు



ధర్నా చేస్తున్న రైతులు

# సబ్ స్టేషన్ ముందు రైతుల ధర్నా

**పగటిపూట బోర్ బావులకు విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్..**

రోళ్ల, డిసెంబర్ 23

: రొళ్ల సబ్ స్టేషన్ పరిధిలోని వన్నారనపల్లి ఫిడర్ పరిధిలోని ఐదు గ్రామాల బోర్ బావులు కలిగిన రైతులకు కేవలం రాత్రి పూట మాత్రమే విద్యుత్ ను ఇస్తున్నారని పగటిపూట ఇవ్వడం లేదని మంగళవారం రోళ్ల విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ఆందోళన చేపట్టారు.గత నెలరోజులుగా ఇదే సమస్య ఉందని అధికారులకు తెలిపిన చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఈరోజు నుంచినే సమస్యను పరిష్కారిస్తామని ఏఈ నిజముద్దీన్ జోక్యం చేసుకుని తెలపడంతో ఆందోళన విరమించారు. ఫీడర్ లా వారిగా నేటి నుంచి విద్యుత్ సరఫరా వేళలు వన్నారనపల్లి ఫీడర్ పరిధిలోని రైతులు మంగళవారం సబ్ స్టేషన్ ముందు చేసిన ధర్నాకు అధికారులు బుధవారం నుంచి పగటిపూట విద్యుత్ సరఫరా చేయడానికి చర్యలు చేపట్టారు. ఎచ్. ఎం పల్లి ఫీడర్ పరిధిలోని గ్రామాల రైతులకు రాత్రి 9 నుంచి 12 గంటల వరకు ఉదయం 6 గంటల నుంచి 10 గంటలవరకు ఉంటుందని, గుడ్డుగురికి ఫీడర్ పరిధిలోని గ్రామాల రైతులకు రాత్రి 12 గంటల నుంచి 3 గంటలవరకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలవరకు, వన్నారనపల్లి ఫీడర్ పరిధిలో ని గ్రామాల రైతులకు రాత్రి 3 గంటలనుంచి తెల్లవారుజామున 6 గంటలవరకు మధ్యాహ్నం 2 గంటలనుంచి సాయంత్రం 6 గంటలవరకు ఉంటుందని ఎ ఇ నిజాముద్దీన్ తెలిపారు.



నిత్యావసరాలు అందిస్తున్న దృశ్యం

# పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆశ్రమంలో వస్త్రాలు నిత్యావసర సరుకులు పంపిణీ..

**టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కదిరికోట శాలేమ్ ..**

**ఎమ్మిగనూరు, డిసెంబర్ 23 :**

ఎమ్మిగనూరు పట్టణంలో కదిరికోట శాలేమ్ సింగనేటి నరసన్న సామాజిక సేవా కార్యక్రమంలో మాట్లాడుతూ క్రిస్మస్ శుభ సందరరేలో అనాధలు దిక్కులేని వారు వ ృద్ధులకు అన్నదానం చేసి నూతన వస్త్రాలు నిత్యావసర సరుకులు బియ్యము బ్యాళ్ళు మంచి నూనె మొదలగునవి అందజేశారు. క్రీస్తు చూపిన మార్గంలో నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించుము అన్న మాటలు గుర్తు చేసుకుంటూ మన దగ్గర ఉన్నది కొంత సహాయం బీదలకు దిక్కులేని వారికి విధవరాలుకు సహాయం అందించినప్పుడే ఈ లోకమాలీన్యము తనకు అంటకుండా తన్నుతాను కాపాడుకుంటాడని చెప్పిన ఈ గొప్ప మాటను బట్టి ఎంతోమంది క్రైస్తవ మిషనరీలు ఈ భారత దేశంలో విద్యా వైద్యం న్యాయం అందించారని గుర్తు చేసుకుంటున్నామనిలి తెలియజేశారు ఈ కార్యక్రమంలో పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ కమిటీ సభ్యులు జెపి లినాగప్ప, అశోక్ చక్రవర్తి,పూజారి మోహన్,రామాంజనేయులు,విల్సన్ తదితరులు పాల్గొన్నారు.



రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న పత్రికా విలేకరులు

# దీక్షలకు జర్నలిస్టుల సంఘీభావం

**ఆదోని, డిసెంబర్ 23 :**

ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో గత 37 రోజుల నుండి రిలే నిరాహార దీక్షకు మేము సైతం అంటూ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులు మంగళవారం రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్టులు మల్లికార్జున దశరథ్‌తోపాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు. దీక్షలకు మద్దతు తెలపడం అభినందనీయమని నాయకులు రఘురామయ్య, కృష్ణమూర్తి, జగదీష్, దస్తగిరి నాయుడు, నూర్ అహ్మద్ ప్రశంసించారు. ప్రముఖ కవి జర్నలిస్టు అధ్యాపకులు న్యాయవాది డాక్టర్ జి నల్లారెడ్డి మాట్లాడుతూ ఆదోని జిల్లా ప్రకటించేంతవరకు ఈ రిలే నిరాహార దీక్ష కొనసాగుతుందన్నారు. అనేక రకాల ఉద్యమ సంఘాలతో పాటు కుల మత వర్గ వర్గ భేదం లేకుండా వివిధ కులాలు వివిధ మతాలు వారూ రోజుకు ఒక కులం చొప్పున కూడా రిలే నిరాహార దీక్షలో పాల్గొంటున్నారన్నారు.

# నీలకంఠేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎంపీ బుట్టా రేణుక

**ఎమ్మిగనూరు, డిసెంబర్ 23 :**

ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రసిద్ధ నీలకంఠేశ్వర స్వామి దేవాలయంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక గారు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి దివ్య ఆశీస్సులు పొందారు. ఈ సందరరేగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో పులకరించింది.అనంతరం జనవరి 5వ తేదీన ఘనంగా జరగబోయే నీలకంఠేశ్వర స్వామి మహా జాతర రథోత్సవాన్ని పురస్కరించుకుని రథం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ మహోత్సవం ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించబడాలని, ఎమ్మిగనూరు ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, సుఖసమ ృద్ధులు కలగాలని స్వామివారిని ప్రార్థించారు.



నీలకంఠేశ్వర స్వామిని దర్శించుకుంటున్న మాజీ ఎంపి బుట్టా రేణుక







సెమీ క్రిస్మస్ వేడుకలనుద్దేశించి సందేశమిస్తున్న ఫాదర్ రాజేంద్ర రెడ్డి, పాస్టర్ ముత్తు మనోహర్ బాబు .క్రిస్మస్ తాతతో చిన్నారులు

# రెయిన్ బో హైస్కూల్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు

## అందరినీ ఆకట్టుకున్న పశువుల పాక..

**పెద్దకడబూరు, డిసెంబర్ 23 :**

పెద్దకడబూరు గ్రామంలోని రేయిన్ బో ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం





అందరినీ ఆకట్టుకున్న పశువుల పాక

సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు జయశ్రీ, లింగమ్మ, రాజు తయారు చేసిన పశువుల పాక, అందులోని క్రీస్తు జననం దృశ్యాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే క్రిస్మస్ పాటలకు చిన్నారులు డ్యాన్స్ తో అలరించారు. సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య ప్రసంగీకులుగా సీఎస్ఐ చర్చి పాస్టర్ రెవరెండ్ ముత్తు మనోహర్ బాబు, ఆర్సీఎం చర్చి ఫాదర్ రాజేంద్ర రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సెమీ క్రిస్మస్ సందేశమిచ్చారు. లోక కల్యాణం నిమిత్తం దేవుని కుమారుడు మనుష్య రూపంలో యేసుకీస్తుగా భూమిపై అవతరించడాన్ని క్రిస్మస్ గా జరుపుకుంటున్నామని తెలిపారు. యేసుకీస్తు కన్య మరియ గర్భాన బెత్లహేమ్ నందు పశువుల పాకలో జన్మించారని గుర్తు చేశారు. క్రీస్తు ఈ లోకంలో ముప్పై మూడున్నర సంవత్సరాల జీవించి మానవాళిని సన్మార్గంలో నడిపించారన్నారు. ప్రతి ఒక్కరూ దయ, కరుణ, జాలి, ప్రేమ, సోదరభావం వంటి లక్షణాలు కలిగి సత్ప్రవర్తనతో జీవించాలని క్రీస్తు ప్రభోదించారని తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ గోవిందరెడ్డి, ఉన్నత పాఠశాల ఇన్ చార్జ్ పుల్లయ్య, ప్రైమరీ ఇన్ చార్జ్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ యేసుకీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తన కలిగి క్రీస్తు అడుగు జాడలలో నడవాలని కోరారు. సెమీ క్రిస్మస్ వేడుకలలో భాగంగా కేక్



మాట్లాడుతున్న కరస్పాండెంట్ గోవిందరెడ్డి

కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కరస్పాండెంట్ గోవిందరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ ఫాదర్ రాజేంద్ర రెడ్డి, పాస్టర్ ముత్తు మనోహర్ బాబులను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాల్ కృష్ణ, అశోక్, రమేష్, గోపాల్, శ్రీరామ్, సుశీల, జయశ్రీ, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.







క్రిస్మస్ పాటలకు డాన్స్‌తో అలరించిన చిన్నారులు. సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు .

# అసత్య పుకార్లకు శాశ్వత విరామం పలకాలి

## దుష్ప్రచారం చేస్తే సహించేది లేదు.. మాజీ ఎంపి బుట్టా రేణుక..

**ఎమ్మిగనూరు, డిసెంబర్ 23 :**

అసత్య పుకార్లకు శాశ్వత విరామం కావాలని, దుష్ప్రచారం చేస్తే సహించేది లేదని మాజీ ఎంపి బుట్టా రేణుక అన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్తగా తనపై "పార్టీ మారుతున్నారు""బీజేపీ–జనసేనలో చేరుతున్నారు" అనే అసత్య పుకార్లు, తప్పుడు ప్రచారాలు తగదన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మ్మిగనూరు నియోజకవర్గంలో పార్టీ పట్ల, తన పట్ల రోజు రోజుకీ పెరుగుతున్న ప్రజల విశ్వాసం, కార్యకర్తల అండ, నాయకుల ప్రేమను చూసి ఓర్వలేక, కొంతమంది స్వార్ధ రాజకీయ శక్తులు, రాజకీయంగా దిగజారిన వ్యక్తులు ఈ నీచమైన దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారన్నారు. ప్రజలు ఈ కుట్రలను స్పష్టంగా గమనిస్తున్నారని గుర్తుంచుకోవాలన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న నాయకురాలినని, సామాజిక న్యాయం, సంక్షేమ పాలన, బలహీన వర్గాల సాధికారత అనే పార్టీ మూల సిద్ధాంతాలే తన రాజకీయ జీవనానికి దారిదీపాలు అన్నారు. ఈ సిద్ధాంతాలను జీవితాంతం అనుసరిస్తూ ముందుకు సాగడమే తన స్పష్టమైన సంకల్పం అన్నారు.పార్టీ సిద్ధాంతాలే నా సిద్ధాంతాలు, అధినేత ఆలోచనలే నా రాజకీయ దారిదీపం, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, నిర్మాణకర్త, మాజీ ముఖ్యమంత్రి



మాట్లాడుతున్న మాజీ ఎంపి బుట్టా రేణుక

వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనపై పెట్టుకున్న అపార విశ్వాసమే నా రాజకీయ జీవితానికి బలం.అదే విశ్వాసంతోనే గతంలో పార్టీ స్టార్ క్యాంపెయినర్‌గా నియమించి, రాష్ట్రవ్యాప్తంగా అనేక కీలక కార్యక్రమాల్లో బాధ్యతలు అప్పగించారన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్తగా పనిచేసే అవకాశం ఇచ్చి, నా పనితీరు, నిబద్ధతపై సంత ృప్తి చెంది ప్రస్తుతం కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్తగా నియమించారు. ఇది నాకు దక్కిన గౌరవం మాత్రమే కాదు పార్టీ నాపై ఉంచిన నమ్మకానికి, నా అంకితభావానికి స్పష్టమైన నిదర్శనం.ఇంతటి గౌరవాలు, బాధ్యతలు లభిస్తున్న తరుణంలో నేను పార్టీ మారుతానన్న ప్రచారం పూర్తిగా అవాస్తవం, అర్థహీనమైన కుట్ర మాత్రమే ఇది ప్రజలను తప్పుదోవ పట్టించాలనే రాజకీయ లాభం కోసం చేసే చౌకబారు ప్రయత్నం.ఈరోజూ అదే జరుగుతోంది ప్రజల అక్కసు ఓర్వలేకే ఈ పుకార్లు పుట్టిస్తున్నారు.ఎమ్మిగనూరు నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్న మా పార్టీ కార్యాలయం యథావిధిగా ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు నిరంతరం అందుబాటులో ఉంది.అదేవిధంగా కర్నూలులో కూడా పార్టీ కార్యాలయం ఉంది అక్కడ అందుబాటులో ప్రజలతో మరింత దగ్గరగా ఉంటున్నాము. ఇవన్నీ పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న సహజమైన, పారదర్శక చర్యలే ఎలాంటి రాజకీయ మార్పులకు సూచన కాదు.సందరరేగా అసత్య పుకార్లు పుట్టించి, కావాలనే దుష్ప్రచారాలు చేస్తున్న వారికి ఒకటే సూటిగా హెచ్చరిస్తున్నాను రాజకీయ లబ్ధి కోసం అబద్ధాలు ప్రచారం చేయడం మానుకోవాలి.బివాస్తవాలను వక్రీకరించి ప్రజల్లో అపోహలు కలిగించే ప్రయత్నాలు కొనసాగిస్తే, వాటిని సహించేది లేదు. మీరు దీన్ని వార్నింగ్‌గా, అభ్యర్థనగా లేదా వాస్తవాల హెచ్చరికగా తీసుకోండి మీ ఇష్టం. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారుఎవరు నిజాయితీగా ఉన్నారో, ఎవరు కుట్రలు చేస్తున్నారో వారికి స్పష్టంగా తెలుసు. ప్రజలే మీ అసత్యాలను గుర్తించి తగిన విధంగా స్పందిస్తారు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం, మా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు మేము ఎల్లప్పుడూ అండగా, అందుబాటులో ఉంటాం. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీ ఆదేశాలకు లోబడి, పార్టీ బలోపేతమే మా ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు.

# ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరించాలి

## హౌసింగ్ లే ఔట్‌లలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి.. ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు రాకూడదు.. జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి..

**ఆదోని, డిసెంబర్ 23:**

గ్రామాల్లో తప్పనిసరిగా ఇంటింటికీ వెళ్ళి చెత్త ను సేకరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.మంగళవారం మంత్రాలయం మండలం కేంద్రంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు.. ఈ సందరరేగా రామచంద్ర నగర్ కాలనీలో పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, వీధి విద్యుత్ దీపాల సదుపాయాలపై కాలనీ వాసులతో ఆరా తీశారు..అనంతరం హౌసింగ్ లే ఔట్ ను పరిశీలించి, లబ్ధిదారులతో కలెక్టర్ సంభాషించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రామచంద్ర నగర్ కాలనీ వాసులతో మాట్లాడుతూ ఇంటింటి కీ వచ్చి చెత్త సేకరిస్తున్నారా, త్రాగునీటి సరఫరా ఎలా ఉంది, వీధి దీపాలు ఉన్నాయా అని కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు తెల్లవారుజామునే ఇంటింటికి వచ్చి పారిశుధ్య సిబ్బంది చెత్త సేకరిస్తున్నారని, తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి వారికి అందిస్తున్నామని, అదే విధంగా త్రాగు నీటి సమస్య, వీధి దీపాల సమస్యలు లేవని కాలనీ వాసులు కలెక్టర్ కి తెలియచేశారు.. కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్ ఏర్పాటు చేయించాలని కాలనీ వాసులు కలెక్టర్ ద ృష్టికి తీసుకు రాగా, తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్ మండల కేంద్రంలో ఉన్న హౌసింగ్ లే అవుట్ ను పరిశీలిస్తూ, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని లేఔట్ లో నివాసం ఉన్న వారిని ఆరా తీశారు.. త్రాగు నీటి సమస్య ఉందని, స్ట్రీట్ లైట్ లు, రోడ్డు వేయించాలని కలెక్టర్ ద ృష్టికి తీసుకువచ్చారు..రోడ్డు వేయిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. త్వరితగతిన త్రాగు నీటి సమస్యను పరిష్కరించాలని, రెండు రోజుల్లో స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిపిఓ ను, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు..హౌసింగ్ లే ఔట్ లలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హౌసింగ్ పీడీని ఆదేశించారు..

**పాజిటివ్ పర్సెప్షన్ లో హౌసింగ్ అంశంపై ప్రజల నుండి పాజిటివ్ ఫీడ్ బ్యాక్ రావాలి**

హౌసింగ్ అంశంపై ప్రజల నుంచి పాజిటివ్ ఫీడ్‌బ్యాక్ రావాలని



మంత్రాలయం వీధుల్లో పర్యటిస్తున్న కలెక్టర్ సిరి

కలెక్టర్ హౌసింగ్ ఇంజినీర్ లను, ఎంపిడిఓ ను, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లను ఆదేశించారు.. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు రిజిస్టర్ లు మెయింటైన్ చేసి ఏ దశలో ఎంత డబ్బు జమ అయింది, సిమెంట్ కి ఎంత, స్టీల్ కి ఎంత డబ్బు జమ అయింది అనే వివరాలను రిజిస్టర్ లో నమోదు చేసి సంబంధిత లబ్ధిదారులతో సంతకం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందరరేగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ నిర్వహిస్తున్న రిజిస్టర్ ను కలెక్టర్ పరిశీలించి, నమోదు అంశంపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మంత్రాలయం టీడీపీ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, హౌసింగ్ పిడి చిరంజీవి, మంత్రాలయం నియోజకవర్గ మండల స్పెషల్ అధికారి/ డి పి ఓ భాస్కర్, ఆదోని ఆర్డీఓ కార్యాలయం పరిపాలన అధికారి వసుంధర దేవి, మంత్రాలయం తహసిల్దార్ రమాదేవి, ఎంపిడిఓ నూర్జహాన్, తదితరులు పాల్గొన్నారు.








మంత్రాలయంలో సౌకర్యాల గురించి మహిళలతో మాట్లాడుతున్న కలెక్టర్ సిరి. మంత్రాలయంలో పాఠశాల మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ . విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్


# మా బాడీ మాఇష్టం - అనసూయ

నటుడు శివాజీ వ్యాఖ్యలపై సింగర్ చిన్మయి సోషల్ మీడియా వేదికగా ఘాటుగా స్పందించారు. హీరోయిన్లు చీరలు కట్టుకోవాలని, లేదంటే వారి 'సామాన్లు' కనిపిస్తాయని శివాజీ అనడాన్ని చిన్మయి తప్పుబట్టింది. ముఖ్యంగా 'దరిద్రపు ము?' వంటి బూతు పదాలను ప్రొఫెషనల్ వేదికలపై వాడటం ఏంటని శివాజీని ప్రశ్నించింది. సామాన్లు వంటి పదాలను కేవలం 'ఇన్సెల్స్' (స్త్రీ ద్వేషులు) మాత్రమే వాడుతుంటారని ఆమె విమర్శించింది. అంతేగాకుండా హీరోయిన్లు భారతీయ సంప్రదాయం పాటించాలని చెప్పిన శివాజీ.. తాను మాత్రం జీన్స్, హూడీలు ధరిస్తారు. సంప్రదాయం గురించి అంతగా మాట్లాడేటప్పుడు ఆయన కేవలం ధోతీలు మాత్రమే కట్టుకోవాలి కదా? నుదుట బొట్టు పెట్టుకోవాలి, వివాహం అయినట్లు గుర్తుగా కంకణాలు, మెట్టెలు ధరించాలి కదా? అంటూ చిన్మయి ప్రశ్నించింది. ఒక సినిమాలో విలన్‌గా నటించిన శివాజీ.. బయట ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ద్వారా స్త్రీలను ద్వేషించే వ్యక్తులకు హీరోగా మారుతున్నారని ఆమె ఎద్దేవా చేసింది. ఒక బహిరంగ వేదికపై మహిళల పట్ల ఇలాంటి ప్రవర్తన ఉండటం నమ్మశక్యంగా లేదని, అసలు మహిళలను ఇక్కడ ఎలా చూస్తున్నారో అర్థమవుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చిన్మయి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట చర్చకు దారితీశాయి.నటుడు శివాజీ వ్యాఖ్యలపై ఇప్పటికే సింగర్ చిన్మయి స్పందించగా.. తాజాగా యాంకర్, నటి అనసూయ కూడా శివాజీకి గట్టి కౌంటర్‌ను ఇచ్చింది. అనసూయ ఎక్స్ వేదికగా పోస్ట్ పెడుతూ.. ఇది మా బాడీ.. మీది కాదు. మాకు నచ్చినట్లు మేం ఉంటాం అంటూ శివాజీకి కౌంటర్ ఇచ్చారు. మహిళలకు తమకు నచ్చిన దుస్తులు వేసుకునే స్వేచ్ఛ ఉందని, వారి వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకోవడం తప్పని శివాజీ వ్యాఖ్యలను పలువురు తప్పుపట్టారు. ఈ వ్యాఖ్యలను తప్పుబడుతూ ఇప్పటికే సింగర్ చిన్మయి, అనసూయ శివాజీని విమర్శించగా.. తాజాగా మంచు మనోజ్ కూడా శివాజీ పేరు ఎత్తకుండానే ఆయనకు గట్టి కౌంటర్ ఇచ్చారు. మహిళలను కించపరిచేలా మాట్లాడటం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని మనోజ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ఒక లేఖ విడుదల చేశాడు. మహిళల దుస్తుల విషయంలో నీతులు చెప్పడం, వారిపై నైతిక బాధ్యత లేదు అని ఆరోపించడం అనేది చాలా పాత కాలపు ఆలోచన. ఇలాంటి వ్యాఖ్యలు తనను తీవ్ర నిరాశను కలిగించాయని మనోజ్ పేర్కొన్నారు. సమానత్వం, గౌరవం, వ్యక్తిగత స్వేచ్ఛ అనేవి చర్చించలేని అంశాలని మహిళల బట్టలపై తీర్పు ఇచ్చే అధికారం ఎవరికీ లేదని ఆయన తేల్చి చెప్పారు. మహిళలను కించపరిచేలా వస్తువులుగా చూస్తూ మాట్లాడిన ఆ సీనియర్ నటుడి తరపున నేను క్షమాపణలు చెబుతున్నాను. పబ్లిక్ ఫిగర్స్‌గా ఉన్నవారు సమాజంపై తమ మాటల ప్రభావం ఉంటుందని గుర్తించి బాధ్యతగా మాట్లాడాలని ఆయన హితవు పలికారు. హిళలకు ఎప్పుడూ గౌరవం, సమానత్వం దక్కాలి. ఇలాంటి విషయాల్లో మౌనంగా ఉండటం సరైన పద్ధతి కాదు. మనోజ్ కుమార్ తన పోస్ట్‌ను ముగించాడు.





# అభిమానులు ఆటపట్టించిన జగపతిబాబు



టాలీవుడ్‌లో శోభన్ బాబు తర్వాత అంతటి ఫ్యామిలీ హీరో ఇమేజ్ సంపాదించుకున్న నటుడు జగపతి బాబు. వరుస సూపర్ హిట్ చిత్రాలతో మహిళా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న ఆయన, సెకండ్ ఇన్నింగ్స్‌లో విలన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఊహించని స్థాయిలో సత్తా చాటుతున్నారు. అలాంటి సీనియర్ హీరో తాజాగా తన ఇంట్లో ఒక పెద్ద శుభకార్యం జరిగిందంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. తన రెండో కూతురి పెళ్లి జరిగిపోయిందంటూ జగపతి బాబు షేర్ చేసిన వీడియో నెట్టింట వేగంగా వైరల్ అయింది. సాధారణంగా సెలబ్రిటీల ఇంట్లో పెళ్లి అంటే భారీ ఏర్పాట్లు, ఆర్భాటం ఉంటాయి. కానీ జగపతి బాబు మాత్రం చాలా సింపుల్‌గా మా రెండో అమ్మాయి పెళ్లయి పోయిందోచ్ అంటూ వీడియోను షేర్ చేయడంతో అభిమానులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. నిజంగానే పెళ్లి జరిగిందా? లేక సరదాగా చేసిన పోస్టా? అన్న సందేహాలు నెటిజన్లలో మొదలయ్యాయి. ఈ సస్పెన్స్‌కు క్లారిటీ వచ్చింది. జగపతి బాబు షేర్ చేసిన వీడియో అసలు నిజమైన పెళ్లి వీడియో కాదు. అది పూర్తిగా ఏఐ టెక్నాలజీతో రూపొందించిన క్రియేటివ్ కంటెంట్ అని తేలింది. టెక్నాలజీ ఎంతగా అభివృద్ధి చెందిందో చూపించడమే కాకుండా, తన అభిమానులను సరదాగా ఆటపట్టించాలన్న ఉద్దేశంతోనే ఈ వీడియోను షేర్ చేసినట్లు తెలుస్తోంది. జగపతి బాబు ఇప్పటికే తన పెద్ద కూతురు పెళ్లిని చాలా నిరాడంబరంగా, విదేశీయుడితో జరిపించిన విషయం తెలిసిందే. అలాగే తన పిల్లల విషయంలో ఆయన ఎంతో స్వేచ్ఛనిచ్చే తండ్రిగా కూడా పేరుంది. గతంలో ఇచ్చిన పలు ఇంటర్వ్యూల్లో తన రెండో కుమార్తెకు పెళ్లి చేసుకోవాలన్న ఆసక్తి లేదని, అది పూర్తిగా ఆమె వ్యక్తిగత నిర్ణయమని ఆయన స్పష్టంగా చెప్పారు. 'నా పిల్లలు ఏం చేయాలనుకుంటారో అది వారి ఇష్టం. పెళ్లి అనేది వారి ఛాయిస్. నేను ఎప్పుడూ ఒత్తిడి చేయను' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు అప్పట్లో ప్రశంసలు అందుకున్నాయి.మొత్తానికి పెళ్లి కబురు అనుకుని సంబరపడ్డ అభిమానులకు ఇది ఒక స్వీట్ షాక్‌గా మారింది.

# రవిబాబు మరో ఆసక్తికర సినిమా



క్రియేటివ్ డైరెక్టర్ రవిబాబు మరోసారి ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచే ప్రకటన చేశారు. ఇటీవల ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన 'ఏనుగు తొండం ఘటికాచలం' సినిమా థియేటర్లకు కాకుండా నేరుగా ఈటీవీ విన్ ఓటీటీలో విడుదలైన విషయం తెలిసిందే. ఆ సినిమా తర్వాత ఇప్పుడు రవిబాబు తన కొత్త ప్రాజెక్ట్‌ను అధికారికంగా అనౌన్స్ చేస్తూ ఆసక్తికరమైన అప్డేట్ ఇచ్చారు. తాజాగా ఈ కొత్త సినిమాకు సంబంధించిన కాన్సెప్ట్ పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఆ పోస్టర్ చూడగానే ఇది సాధారణ సినిమాకాదు, పూర్తిగా భిన్నమైన కథతో రూపొందుతున్న సినిమా అనే ఫీలింగ్ కలుగుతోంది. వింతగా, మిస్టీరియస్‌గా ఉన్న పోస్టర్ సినిమా క్రైమ్ థ్రిల్లర్ జానర్‌లో ఉండబోతుందని స్పష్టమైన సంకేతాలు ఇస్తోంది.

రవిబాబు స్టైల్‌కు తగ్గట్టుగా ఈ సినిమా కూడా కొత్త ఆలోచనలతో ప్రేక్షకులను ఆశ్చర్యపరచనుందనే అంచనాలు మొదలయ్యాయి. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను బుధవారం ఉదయం 10:30 గంటలకు వెల్లడించనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. సినిమా టైటిల్‌తో పాటు నటీనటులు, సాంకేతిక బృందం వివరాలను ఒకేసారి బయటపెట్టనున్నారు. దీంతో రవిబాబు అభిమానులతో పాటు సినీ వర్గాల్లో కూడా ఈ అప్డేట్ కోసం ఆసక్తి నెలకొంది.ఈ ప్రాజెక్ట్‌ను ఫ్లయింగ్ ఫ్రాగ్స్ సంస్థ, సురేష్ ప్రొడక్షన్స్ కలిసి నిర్మిస్తున్నాయి. ఈ రెండు ప్రతిష్టాత్మక బ్యానర్లు ఒకే ప్రాజెక్ట్ కోసం చేతులు కలపడం సినిమాపై మరింత

నమ్మకాన్ని పెంచుతోంది. కంటెంట్‌కు పెద్దపీట వేసే ఈ బ్యానర్ల నుంచి ఒక నాణ్యమైన సినిమా రాబోతుందనే టాక్ వినిపిస్తోంది. ఇప్పటివరకు డిఫరెంట్ కాన్సెప్ట్స్, వినూత్న కథలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న రవిబాబు, ఈసారి కూడా అదే స్థాయిలో ఒక కొత్త క్రైమ్ కథను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారని తెలుస్తోంది.

# బెట్టింగ్ యాప్‌ల ప్రచార వ్యవహారం



సిఐడి విచారణకు హాజరైన మంచు లక్ష్మి

నిషేధిత బెట్టింగ్ యాప్‌ల ప్రచార వ్యవహారానికి సంబంధించి సినీ నటి మంచు లక్ష్మి మంగళవారం హైదరాబాద్‌లోని సీఐడీ విచారణకు హాజరయ్యారు. లక్డీకపూల్‌లోని సీఐడీ కార్యాలయానికి చేరుకున్న ఆమెను ఈ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు గానూ అందిన పారితోషికం మరియు కమీషన్ల లావాదేవీలపై అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నిస్తున్నారు. గతంలోనే ఇదే కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా ఆమెను విచారించగా, ఇప్పుడు సీఐడీ అధికారులు మరిన్ని వివరాలను సేకరిస్తున్నారు. కాగా, ఇదే వ్యవహారంలో గతంలో టాలీవుడ్ ప్రముఖ నటులు విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్ వంటి వారు కూడా విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. సెలబ్రిటీల ప్రచారం కారణంగా సామాన్యులు ఈ బెట్టింగ్ యాప్‌ల బారిన పడుతున్నారనే ఆరోపణల నేపథ్యంలో దర్యాప్తు సంస్థలు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.

# డ్రెస్సింగ్‌పై శివాజీ వ్యాఖ్యలు




హీరోయిన్ల డ్రెస్సింగ్‌పై శివాజీ వ్యాఖ్యలు

దుమారం రేపుతున్న నటుడి కామెంట్స్

హీరోయిన్‌ల అందం వాళ్లు వేసుకునే డ్రెస్‌లలో ఉంటుందని నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. నిండుగా దుస్తులు వేసుకుంటేనే గౌరవం ఉంటుందన్న ఆయన వ్యాఖ్యలపై పలువురు సెలబ్రిటీలు మండిపడుతున్నారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన 'దండోరా' ఈనెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఏర్పాటుచేసిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో శివాజీ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఈవెంట్‌లో యాంకర్ డ్రెస్ సెన్స్ బాగుందని చెప్పిన శివాజీ హీరోయిన్‌ల దుస్తుల గురించి మాట్లాడారు. నటీమణులు కొంచెం డ్రెస్ సెన్స్ పాటించాలి. ఇలా చెబుతున్నందుకు ఏమనుకోవద్దు. మీ అందం మొత్తం నిండుగా వేసుకొనే దుస్తుల్లోనే ఉంటుంది. ఫ్యాషన్ దుస్తులు వేసుకున్నప్పుడు అందరూ బాగున్నాయనే అంటారు. కానీ, లోపల తిట్టుకుంటారు. స్త్రీ అంటే ప్రకృతి. ఎంత అందంగా ఉంటే అంత గౌరవం పెరుగుతుంది మా అమ్మ.. అంటే నటి సావిత్రి ఇప్పటికీ నిండైన రూపంతో గుండెల్లో కనబడుతూ ఉంటుంది. అప్పట్లో సౌందర్య ఈ జనరేషన్‌లో రష్మిక చక్కగా ఉంటారు. గ్లామర్ ఉండాలి.. కానీ దానికి ఒక హద్దు ఉండాలి. స్వేచ్ఛ అనేది అదృష్టం. దాన్ని కోల్పోవద్దు. ప్రపంచ వేదికలపై కూడా చీర కట్టులో వచ్చినవారికే విశ్వసుందరి కిరీటాలు వచ్చాయని శివాజీ అన్నారు.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.